జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 194 | హైదరాబాద్, మే 06 శుక్రవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



# మరో కోనసీమగా కాగ్నా ఏరియా..

## మండు వేసవిలో నిండుగా చెక్‌డ్యాంలు

తెలంగాణలోని పలు ప్రాంతాలు ఇప్పుడు కోనసీమను తలపిస్తున్నాయి. ఒకప్పుడు ఎండిన చెరువులు, నెర్రెలువారిన కాల్వలు, పిచ్చిమొక్కలతో దారుణంగా కనిపించే పల్లెల్లో ఇప్పుడు కొత్తకళ కనిపిస్తోంది. ఇదంతా తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ తీసుకున్న ముందుచూపు నిర్ణయాలతోనే సాధ్యమైంది. ఎక్కడ చూసినా చెరువులన్నీ నిండుగా జలాలతో కళకళలాడుతున్నాయి. పచ్చని పొలాలు కనువిందు చేస్తున్నాయి.. కాగా, వికారాబాద్ జిల్లాలోని కాగ్నా నది ఏరియా అయితే.. అచ్చు కోనసీమను మరిపిస్తోంది..

వికారాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఒక నిర్ణయం అనేక ఫలితాలనిస్తోంది. నదులపై వంతెనల స్థానంలో బ్రిడ్జి కమ్ బ్యారేజీలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అప్పటి నుంచి ఎక్కడ కొత్తగా వంతెన నిర్మిస్తే దాని పక్కనే బ్యారేజీలను నిర్మిస్తున్నారు. ఈ నిర్ణయంతో జీవం కోల్పోయిన కాగ్నా నదిలో ప్రస్తుతం జలకళ ఉట్టిపడుతోంది. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల మీదుగా ప్రవహించే కాగ్నాలో ఇప్పుడు జల సందడి దర్శనమిస్తోంది. మండు వేసవిలోనూ నదిలో నీటి పరవళ్లు సవ్వడి చేస్తున్నాయి. నీటి లభ్యత పెరగడంతో సాగు విధానం పూర్తిగా మారిపోయింది. బ్రిడ్జి కమ్ బ్యారేజీలు నిర్మించిన ప్రతిచోట మరో కోనసీమ దర్శనమిస్తోంది. పచ్చని పొలాలు.. ఏపుగా పెరిగిన వివిధ వృక్షాలు.. పక్షుల సందడి విశేషంగా ఆకట్టుకుంటోంది. జిల్లాలోని వికారాబాద్..తాండూరు ప్రాంతాల మీదుగా ప్రవహించే కాగ్నా నది నిన్న మొన్నటి వరకు పెద్దగా సాగుకు ఉపయోగపడలేదు. కేవలం తాగునీటి అవసరాలకు ఈ నదిని వినియోగిస్తూ వచ్చారు. నదిలో నీటి లభ్యత పెద్దగా లేకపోవడంతో పంటల సాగు జరగలేదు. నదిపై ఎక్కడా ఆనకట్టలు లేకపోవడం.. నీటి నిల్వకు అవకాశం లేకపోవడంతో ప్రతిఏటా వర్షాకాలంలో కురిసిన నీరు అంతా కూడా కిందకు వెళ్లిపోయేది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తరువాత ప్రభుత్వ (మిగతా 2లో..)

# వడ్లు కొనుగోలు చేయకుండా కేంద్రం కుట్రలు..


## మిల్లర్లపై ఎఫ్‌సీఐ దాడులపై మంత్రి హరీశ్ రావు ఫైర్



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: తడిసిన ధాన్యం ఆరబెట్టి కొనుగోలు చేయాలని కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అకాల వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా పంటలు నీట మునిగి, మరోవైపు కోసిన ధాన్యం వరద నీటిలో తడిసిపోవడంతో రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది. తడిసిన ధాన్యం కొనుగోలుకు ఈ మేరకు సంసిద్ధత వ్యక్తం చేసింది. సిద్ధిపేట మార్కెట్ యార్డును గురువారం వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులను పరిశీలించిన ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. అకాల వర్షాలతో చాలా చోట్ల వరిధాన్యం తడిసిపోయిందన్నారు. తడిసిన ధాన్యం ఆరబెట్టి మిల్లర్లతో కొనుగోలు చేసేలా అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఆదేశించిందని పేర్కొన్నారు. మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యం ఆరబెట్టేలా సకల చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.సిద్దిపేటలో పండిన పంట అంతా కొనే విధంగా 600 ప్యాడీ క్లీనర్లు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. 421 కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ప్రారంభించామన్నారు. రాష్ట్రంలో అనేకచోట్ల సెంటర్లలో కొనుగోలు ప్రారంభమైందన్నారు. ఇందుకు 4 వేల టార్పాలిన్ కవర్లు ఒక్క సిద్దిపేటలో కొనుగోలు చేయడం జరిగిందని, ఎక్కడా ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు వెల్లడించారు. (మిగతా 2లో..)

# ఉగ్రకుట్ర భగ్నం చేసిన పోలీసులు

## తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో పేలుళ్లకు ప్లాన్



హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి : దేశంలో పెద్ద ఎత్తున పేలుళ్లు జరపాలన్న ఉగ్రవాదుల ప్లాన్? పసిగట్టాయి నిఘా వర్గాలు. తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో పేలుళ్లకు ఖలిస్థాన్ ఉగ్రవాదులు కుట్ర పన్నారు. ఈ పన్నాగాన్ని నిఘా వర్గాలు ముందే పసిగట్టాయి. ఆ మేరకు వివిధ రాష్ట్రాలను అప్రమత్తం చేశాయి. ఈ క్రమంలో భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు తరలిస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. హర్యానాలోని బస్తారా టోల్ ప్లాజా వద్ద అనుమానిత కారులో తనిఖీలు చేశారు. కారు నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు లభ్యమయ్యాయి.వాటిలో పాయింట్ థర్టీ కాలిబర్ పిస్టళ్లు, ఐఈడీలు, ఆర్డీఎక్స్ ఉన్నాయి. కారులోని నలుగురు ఖలిస్థాన్ ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు తెలంగాణ, పంజాబ్, హర్యానా పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. అరెస్టయిన ఉగ్రవాదులను గురుప్రీత్, అమన్ దీప్, భూపేంద్ర, పర్మిందర్ గా గుర్తించారు. వారికి పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధాలున్నట్టు పోలీసులు భావిస్తున్నారు. ఆ ఆయుధాలను తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాలకు తరలిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ఆయుధాలను ఉగ్రవాదులు దేశ సరిహద్దులకు ఆవల నుంచి డ్రోన్ల ద్వారా తీసుకువచ్చినట్టు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. పాకిస్థాన్ లో ఉన్న ఖలిస్థాన్ ఉగ్రవాది హర్జీందర్ సింగ్ ఈ ఆయుధాలు పంపినట్టు తెలిసింది.

# దేశద్రోహం చట్టం దుర్వినియోగం..

## సుప్రీంకోర్టులో 10న త్రిసభ్య ధర్మాసనం ముందు వాదనలు..



ఢిల్లీ ప్రజాపాలన ప్రతినిధి : దేశద్రోహంపై వలసరాజ్యాల కాలం నాటి చట్టం యొక్క రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ మే 10న జరుగుతుందని సుప్రీంకోర్టు గురువారం తెలిపింది. కేంద్రం తరఫున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ఈ పిటిషన్‌పై అధికారికంగా స్పందించేందుకు మరింత సమయం కావాలని కోరారు. సమర్థ అధికారుల నుండి ప్రతిస్పందన కోసం ఎదురుచూస్తున్నట్లు మెహతా చెప్పారు. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) ఎన్వీ రమణ, న్యాయమూర్తులు హిమ కోహ్లీ, సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం మెహతాను సోమవారంలోగా తన స్పందనను దాఖలు చేసేందుకు అనుమతించి, పిటిషనర్లను విచారించేందుకు మే 10వ తేదీని నిర్ణయించింది. ఈ పిటిషన్‌లను ఏడుగురు న్యాయమూర్తుల బెంచ్‌కు రిఫర్ చేయాల్సిన అవసరం లేదని, సెక్షన్ 124ఎ రాజ్యాంగపరమైన సమస్యను వినడానికి ముగ్గురు న్యాయమూర్తుల ప్రస్తుత కూర్పు సమర్థులని పిటిషనర్లు తమ వాదనతో మొదట సంతృప్తి చెందాలని బెంచ్ స్పష్టం చేసింది.

## పార్టీని బలోపేతం చేయండి: జేపీనడ్డా



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్రంలో పోస్ట్ మాన్ తరహాలో నాయకులు పని చేస్తే సరిపోదని, పార్టీని గ్రామ స్థాయి నుంచి పటిష్టంగా బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా దిశా నిర్దేశం చేశారు. పార్టీ బలోపేతం కోసం కష్టపడకపోతే ఎలాంటి ఫలితం ఉండదన్నారు. వారంలో ఒకరోజు ఏదైనా ఒక నియోజకవర్గంలో పర్యటించాలన్నారు. పది పాయింట్స్ ఫార్ములా పెట్టుకుని అందరూ కష్టపడి పార్టీ కోసం పని చేయాలని ఆదేశించారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేందుకు బీజేపీకి మంచి అవకాశం ఉందని, ఇందుకోసం గొప్ప గొప్ప కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు అందరూ కలిసి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన కార్యక్రమాలను అందరూ కలిసికట్టుగా అమలు చేయాలన్నారు. పదాధికారులు బూత్ స్థాయిలో ఎప్పటికప్పుడు కార్యక్రమాలు చేపట్టాలన్నారు

## రాహుల్ గాంధీ రాకకోసం ముస్తాబవుతోన్న ఓరుగల్లు



ఓరుగల్లు , ప్రజాపాలన ప్రతినిధి: రాహుల్ గాంధీ రాకకోసం ఓరుగల్లు ముస్తాబవుతోంది. శతాధిక వసంతాల పార్టీ తెలంగాణలో పునర్వైభవం సంతరించుకునేందుకు వేదికగా ఉద్యమాల గడ్డ ఓరుగల్లును ఎంచుకుంది. వరంగల్ సెంటిమెంట్‌తో ఈనెల 6న హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో రాహుల్ గాంధీ సభను సక్సెస్ చేసేందుకు పార్టీ నేతలు విభేదాలన్నీ పక్కనపెట్టి పోటాపోటీగా జనసమీకరణపై దృష్టి పెట్టారు. ఇప్పటికే వరంగల్, హన్మకొండ ప్రాంతాలు జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకుల రాకతో సందడిగా మారింది. రాహుల్ గాంధీ టూర్ ను సక్సెస్ చేస్తూ మరోసారి వరంగల్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని తహతహలాడుతున్న నేతలంతా ఈ సభను ఓన్ చేసుకుంటున్నారు. దీంతో వివిధ నియోజకవర్గాల నుంచి టికెట్లు ఆశిస్తున్న నేతలు పోటా పోటీగా, ఎవరికివారే జనసమీకరణకు ప్రయత్నిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం జరిగిన డిజిటల్ సభ్యత్వ నమోదును ఏ మాత్రం పట్టించుకోని నియోజకవర్గంలోని నేతలు సైతం ఇప్పుడు ఉదయం ఏడుగంటలకే ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు.


## తెలంగాణలో రాజ్యసభ ఉప ఎన్నిక షెడ్యూల్ రిలీజ్

ఢిల్లీ ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్రంలో రాజ్యసభ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ రిలీజ్ చేసింది. ఇటీవల టీఆర్ఎస్ నేత బండ ప్రకాష్ ఎమ్మెల్సీగా ఎన్నిక కావడంతో రాజ్యసభ స్థానానికి రాజీనామా చేశారు. ఈ క్రమంలో ఖాళీ అయిన ఆ స్థానాన్ని భర్తీ చేసే ప్రక్రియను ఈసీ ప్రారంభించింది. ఈ మేరకు షెడ్యూల్ విడుదల చేసింది. మే 12న నోటిఫికేషన్ విడుదల కానుండగా.. 19వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. మే 30న పోలింగ్ నిర్వహించనున్నారు. ఓటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం ఓట్ల లెక్కింపు జరగనుంది.

# పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేసి తీరుతాం: అమిత్ షా



కోల్‌కతా,(ప్రజాపాలన ప్రతినిధి):పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) అమల్లోకి రాబోదని పశ్చిమ బెంగాల్ అధికార పార్టీ టీఎంసీ (తృణమూల్ కాంగ్రెస్) వదంతులను ప్రచారం చేస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా మండిపడ్డారు. కోవిడ్-19 మహమ్మారి ప్రభంజనం ముగిసిన తక్షణం ఈ చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. గురువారం ఆయన సిలిగురిలో జరిగిన పశ్చిమ్ బంగో సమ్మాన్ సమావేశ్‌లో మాట్లాడారు.ముఖ్యమంత్రి మమత బెనర్జీ చొరబాట్లను కోరుకుంటున్నారని అమిత్ షా ఆరోపించారు. “మమత దీదీ చొరబాట్లను కోరుకుంటున్నారు. కానీ టీఎంసీ జనాలు జాగ్రత్తగా వినాలి. సిఎఎ గతంలో, వర్తమానంలో వాస్తవం. అది భవిష్యత్తులో కూడా వాస్తవం” అని చెప్పారు. బెంగాల్‌కు వచ్చిన శరణార్థులు పౌరసత్వం పొందకూడదని మమత కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలం పెరిగినందుకు హర్షం వ్యక్తం చేశారు. శాసన సభలో బీజేపీ బలం ముగ్గురి నుంచి 77 మందికి చేరడానికి అవకాశం కల్పించిన ప్రజలకు ధన్యవాదాలు చెప్పారు. టీఎంసీ అరాచకాలపై పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఆయన రెండు రోజులపాటు రాష్ట్రంలో పర్యటిస్తారు. బెంగాల్ గురించి ఆందోళన అక్కర్లేదు : మమత ఓ వార్తా సంస్థ తెలిపిన వివరాల ప్రకారం, మమత బెనర్జీ స్పందిస్తూ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఢిల్లీలోని జహంగీర్‌పురి, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్‌లలో ఏం జరుగుతోందో చూడాలన్నారు. అంతేకానీ పశ్చిమ బెంగాల్ గురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. విభజనను సృష్టించడమే బీజేపీ పని అన్నారు. హోం మంత్రిగా ఆయన ఏం సాధించారని ప్రశ్నించారు. ఈద్ రోజు కూడా హింసకు పాల్పడ్డారని దుయ్యబట్టారు.



# ఎర్రుపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించిన నేతలు

మధిర మే 5 ప్రజా పాలన ప్రతినిధి నియోజకవర్గ పరిధిలో ఎర్రుపాలెం మండలం గురువారం నాడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ , జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసిన ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొన్న రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు , రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు . రాజులదేవరపాడు గ్రామంలో ప్రధాన యోజన పథకం కింద క్రింద రూ.521.46 లక్షల రూపాయల వ్యయంతో మంజూరు అయినా నఖినవీడు – బుచ్చిరెడ్డి పాలెం, వయా రాజులదేవరపాడు రోడ్ నిర్మాణ పనులకు 8.92 కి.మీ మరియు రూ. 1055.76 లక్షల వ్యయం తో నఖినవీడు నుండి బుచ్చిరెడ్డిపాలెం మధ్య హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు టిఆర్ఎస్.లోక్ సభాపక్ష నేత,పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం నాడు ఎర్రుపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించారు. తెరాస ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ , జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల



కోటేశ్వరరావు కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. పర్యటనలో భాగంగా ముందుగా ఎర్రుపాలెం ఇనగాలి గ్రామంలో నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ నుండి మంజూరు అయిన చేతి బోరు పంపు ను ప్రారంభించారు అలానే అదే గ్రామంలో ఇతర రాజకీయ పార్టీల నుండి పెద్ద ఎత్తున టిఆర్ఎస్ పార్టీ చేరారు వారికి పార్టీ కండువాలు కప్పి టిఆర్ఎస్ లోకి వారిని ఆహ్వానించారు అనంతరం బనిగండ్ల పాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభించారు అనంతరం మండలం పరిధిలోని రాజులదేవరపాడు గ్రామంలో ప్రధాని యోజన గ్రామీణ పథకం క్రింద ఎంపీ నామ నాగేశ్వరరావు , జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతో రూ.521.46 లక్షల రూపాయల వ్యయంతో మంజూరు అయినా నఖినవీడు – బుచ్చిరెడ్డి పాలెం, వయా రాజులదేవరపాడు రోడ్ నిర్మాణ పనులకు 8.92 కి.మీ అలానే ప్రధాన యోజన గ్రామీణ పథకం కింద నుండి మంజూరైన రూ. 1055.76 లక్షల వ్యయం తో సఖినవీడు నుండి బుచ్చిరెడ్డిపాలెం మధ్య హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే భట్టి విక్రమార్క తో కలసి శంకుస్థాపన చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా తనకు కన్న తల్లి లాంటిదని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు అనంతరం బుచ్చిరెడ్డిపాలెం గ్రామాల్లో నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ నుండి మంజూరు అయిన బోరువంపు ఆయన ప్రారంభించారు అలానే గ్రామంలో సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి ఇంటికి వెళ్లి పలకరించారు అలానే పార్టీ నాయకులు త్రివేణి నివాసానికి వెళ్లి పరామర్శించారు అనంతరం నరసింహాపురం గ్రామంలో టిఆర్ఎస్ నాయకులు కాళేశ్వర రావు నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. వెంకటాపురం గ్రామంలో ఇటీవల మరణించిన గౌరాజు వెంకట్రావమ్మ దశదిన పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. జమలాపురం గ్రామంలో తండా నందు వారి సంఘం నాయకుడు ఎన్నిక సందర్భంగా పాల్గొని అభినందించారు. రేమిడిచర్ల గ్రామంలో సామినేని రామచంద్రావు కుమారుడు జగదీష్ వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. కొత్తపాలెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వీరంశెట్టి శ్రీనివాసరావు ను పరామర్శించారు అలానే కత్తి అచ్చుత్ రావు కుమార్తె వివాహ ఎంగెజ్ మెంట్ కు హాజరై ఆశీర్వదించారు అలానే కొత్తపాలెం గ్రామ సర్పంచ్ కత్తి నాగమణి ఇంటికి వెళ్లి పలకరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పీటిసి శీలం కవిత, మండల పార్టీ అధ్యక్షుడు పంబి సాంబశివరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చావా రామకృష్ణ, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వర రెడ్డి, ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్ లు మూల్పూరి శ్రీనివాసరావు, అనుమోలు సాంబశివరావు, రైతు బంధు మండల కన్వీనర్ వేమిరెడ్డి బాలరాఘవ రెడ్డి, మండల పార్టీ కార్యదర్శి యన్నం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షుడు మొగిలి అప్పారావు, వైస్ ఎంపీపీ రామకోటేశ్వరరావు ,ఎంపిటిసి లు కృష్ణా రావు , మల్లికార్జున్ రెడ్డి, కిషోర్ బాబు, సర్పంచ్ లు భాస్కర్ రెడ్డి, శివాజీ, జంగా పుల్లారెడ్డి, కృష్ణారెడ్డి, పురుషోత్తం రాజు,కోట శ్రీనివాసరావు, పెరుగు కృష్ణ,శీలం ఉమామహేశ్వరి, నారాయణరెడ్డి, చుంచు విజయ్ ,యువజన అధ్యక్షులు కొండపాటి సాంబశివరావు, తన్నీరు రవి కుమార్ ,బాణాల వెంకటేశ్వర్లు, బొగ్రా మురళి , బొగ్రా నరసింహారావు, ఎస్ ఎల్ భాస్కర్ , లక్కిరెడ్డి కృష్ణా రెడ్డి, లక్కిరెడ్డి శేఖర్ రెడ్డి , పులి నాగయ్య, బొబ్బిళ్ళపాటి బాబురావు, ప్రశాంత్, పలకంటి సుధీర్ , పెనుగొండ రవి , ఆవుల ముత్తయ్య, గొల్లమూడి వెంకటేశ్వరరావు, నండ్రు రాంబాబు సహా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఐకేపీ వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి




మంచిర్యాల టౌన్, మే 05, ప్రజాపాలన : ఐకేపీ విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలి సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట గురువారం రోజున ధర్నా చేశారు, అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో గ్రామస్థాయిలో 17,600 మంది వివోఏలు గ్రామ సహాయకులుగా పని చేస్తున్నారు. 15 సంవత్సరాల నుండి గ్రామాలలో మహిళల అభివృద్ధికి, మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి వారికి అవగాహన కల్పిస్తూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే లాగా ప్రోత్సహిస్తూ లోన్స్ ఇప్పిస్తూ తిరిగి సక్రమంగా నిర్వహణ చేస్తూ తిరిగి లోన్స్ చెల్లించే విధంగా ప్రోత్సహిస్తున్నారు. మహిళా సంఘాల పనులే కాకుండా ప్రభుత్వం చేపడుతున్న అన్ని రకాల సంక్షేమ పథకాలను విజయవంతంగా నిర్వహిస్తు, ఎన్నో పనులు చేస్తున్న వివోఏ లకు ప్రభుత్వం ప్రస్తుతం మూడు వేల తొమ్మిది వందల రూపాయలు ఇస్తుంది. అది కూడా గ్రేడింగ్ పద్ధతి ద్వారా ఇస్తుంది. చాలీచాలని వేతనాలతో వివోఏ లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం స్పందించి విఓఏ ల సమస్యలు పరిష్కరించాలని లేని యెడల పలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి మరియు వివోఏ జిల్లా గౌరవ అధ్యక్షులు లింగంపల్లి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు కుంటాల కుమార్, జిల్లా కార్యదర్శి జుమ్మిడి లక్ష్మణ్, జిల్లా కోశాధికారి దుర్గం రాములు, జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న,దాసు జిల్లా సహాయ కార్యదర్శి ధర్మయ్య, ఎల్లయ్య, శారదా, అనిత, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ తరగతులను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, మే05, ప్రజాపాలన :ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టనున్న నేపథ్యంలో నిరుద్యోగ యువతకు ప్రభుత్వమే ఉచితంగా అందిస్తున్న శిక్షణ తరగతులను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి అన్నారు. పోలీసు ఎస్.ఐ., కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు జిల్లాలోని 13వ బెటాలియన్ నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ తరగతులకు గురువారం మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావు, అదనపు కమాండెంట్ సురేష్తో కలిసి హాజర య్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీల భర్తీ చేపట్టనున్న నేపథ్యంలో వివిధ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ప్రభుత్వమే ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తుందని, ప్రతి అభ్యర్థి ఇదే చివరి అవకాశంగా భావించి పోటీతత్వంతో కష్టపడి ఉద్యోగం సాధించాలని, అభ్యర్థులు ఏకాగ్రతతో చదువుకునే విధంగా అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, అభ్యర్థులు ఇష్టపడి చదవాలని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో కుటుంబం ఆర్థికపరంగా అభివృద్ధి చెందడంతో పాటు సమాజానికి సేవలు అందించ వచ్చని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిం చారని, అభ్యర్థులు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే విధంగా పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించి వారికి కానుకగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ సహాయ కమాండెంట్ రఘునాథ్ చౌహాన్, ఆర్.ఐ.లు, ఆర్.ఎస్.ఐ.లు, పటాలపు సిబ్బంది పాల్గొన్నారు.

## మరో కోనసీమగా కాగ్నా ఏరియా..

(మొదటి పేజీ తరువాయి)

విధానంలో మార్పు వచ్చింది. నదులపై పెద్ద ఎత్తున చెక్డ్యాంలను నిర్మించడంతో పాటు నదులపై కొత్తగా నిర్మించే వంతెనల స్థానంలో బ్రిడ్జి కమ్ బ్యారేజీలను నిర్మించాలని నిర్ణయించారు. ప్రభుత్వ నిర్ణయంతో కాగ్నా నది స్వరూపం మారిపోయింది. నిన్నటి వరకు వట్టిపోయి కనిపించిన కాగ్నా నదిలో ఇప్పుడు ఎక్కడ చూసినా నీటి ప్రవాహం కనిపిస్తోంది.

**మూడు చోట్ల బ్రిడ్జి కమ్ బ్యారేజీలు**

తాండూరు ప్రాంతంలోని తాండూరు మండలం నారాయణపూర్ గ్రామం, వీర్ శెట్పల్లి గ్రామం, బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామం వద్ద కాగ్నా నదిపై మూడు వంతెనలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇక్కడ వంతెనలతో పాటు బ్యారేజీలను కూడా నిర్మించాలని ప్రతిపాదనలు చేసింది. దీంతో మూడు ప్రదేశాలలో బ్రిడ్జి కమ్ బ్యారేజీలను ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిలో నారాయణపూర్, వీర్శెట్పల్లి గ్రామాల వద్ద బ్రిడ్జి కమ్ బ్యారేజీల నిర్మాణం పూర్తి అయ్యింది. ఇక నారాయణపూర్ గ్రామ ఎగువ భాగం తాండూరు పట్టణ సమీపంలోని కాగ్నా నదిపై చెక్డ్యాంను నిర్మించారు. ప్రస్తుతం ఈ మూడు చోట్ల భారీగా నీటి నిల్వ ఉంది. మండు వేసవిలో కూడా బ్రిడ్జి కమ్ బ్యారేజీల వద్ద నీరు పరవళ్లు తొక్కుతోంది. కిలోమీటర్ల మేరకు కాగ్నా నదిలో నీటి నిల్వ దర్శనమిస్తోంది. నదిలో నీటి నిల్వ పెరగడంతో సమీప పొలాలలో భూగర్భ జలాలు భారీగా పెరిగాయి. కిలోమీటర్ల పొడవునా నదిలో జలకళ సంతరించుకోవడంతో పంటల సాగు విధానంలో సమూల మార్పులు చోటుచేసుకున్నాయి.

## పార్స్ చంద్రగిరి నియోజక వర్గం యువజన విభాగం అధ్యక్షులుగా యం.వినాయక నియామకం



మే,05 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) చంద్రగిరి నియోజక వర్గం యువజన విభాగం అధ్యక్షులుగా యం.వినాయక నియమితులయ్యారు. ఈ మేరకు చంద్రగిరి నియోజక వర్గం అధ్యక్షులు వి.ద్వారకా బాబు, యం.వినాయకను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ఉన్న ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీరు మీ పరిధిలో నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు యం.వినాయక నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ తిరుపతి నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షులు గా యన్. అమరేశ్వరి నియామకం

మే,05 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) తిరుపతి నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షులు గా యన్. అమరేశ్వరి నియమితులయ్యారు. ఈ మేరకు తిరుపతి నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షులు గా యన్. అమరేశ్వరిని ఆంధ్రప్రదేశ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ డా. పి.పరమశివన్ నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ఉన్నముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు



బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలో నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు యన్. అమరేశ్వరి నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## వడ్లు కొనుగోలు చేయకుండా కేంద్రం కుట్రలు..

(మొదటి పేజీ తరువాయి)

రైతులు ప్రభుత్వంతో సచహకరించి కళ్లంలోనే ఆరబెట్టి ధాన్యం తెస్తే, ఆదే రోజు కొనడానికి అవకాశం ఉంటుందని సూచించారు. ఆరబెట్టకుండా మార్కెట్ యార్డుకు, ఐకేపీ సెంటర్లకు తెస్తే వర్షానికి తడిసిపోతున్నాయని, లోతట్టు ప్రాంతంలో ఆరబొస్తే అకాల వర్షం వల్ల ధాన్యం తడుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడైనా పండిన పంట కొనే వ్యవస్థ ఉంది. కాని తెలంగాణ వడ్లు కొనమని మొట్టమొదటి సారి బీజేపీ ప్రభుత్వం మొండికేసి తొండాట ఆడుతుందన్నారు. రా రైస్ కొంటం, బాయిల్డ్ రైస్ కొనం అన్నరు. వేసవిలో తెలంగాణలో బాయిల్డ్ రైస్ మాత్రమే వస్తుంది. అయినా తెలంగాణ ప్రభుత్వం రూ. 3 వేల కోట్ల భారాన్ని భరించి రైతులను కాపాడాలని, రైతులకు మద్దతు ధర కావాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని మంత్రి హరీశ్రావు పేర్కొన్నారు. కక్ష్య కట్టిన కేంద్ర ప్రభుత్వం రైతుల నుండి వడ్లు కొనుగోలు చేసే సమయంలో 2900 రైస్ మిల్లులపై దాడులు చేయిస్తోందని, ఒక నెల ఆగి దాడులు చేస్తే ఏమవుతుందని ప్రశ్నించారు.దేశ చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదు. రైతులు నష్టపోవాలి. వడ్లు కొనొద్దు అన్న కారణంతో ఎఫ్.సీఐ అధికారులతో దాడులు చేయిస్తోంది. మిల్లు యాజామాన్యాలను తమ ఆధీనంలో ఉంచుకుని సీజ్ చేస్తున్నరు. లారీలలో వడ్లు మిల్లుకు వెళ్తే దించే పరిస్థితి లేదు. మేం తనిఖీలు చేయవద్దని అనడం లేదు. ఒక్క నెల అయితే మా ధాన్యం కొనుగోలు పూర్తవుతదని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. వడ్లు కొనుగోలు చేయకపోతే తెలంగాణ ప్రభుత్వానికి చెడ్డపేరు రావాలి. రైతుల వడ్లు కొనొద్దని చూస్తున్నరు. కుట్రతో కేంద్రం వ్యవహరిస్తోంది. దీన్ని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు సోదరులు దీన్ని గమనించాలి. 2990 మిల్లుల మీద రైడ్ చేస్తరా ? ఇప్పుడు చేయడం వల్ల రైతులకు ఇబ్బంది అవుతుందని అన్నారు. వడ్లు కొనబోమని తొండాట ఆడారు. కొనకపోతే తెలంగాణకు చెడ్డ పేరు రావాలని చూశారు. సీఎం కేసీఆర్ రూ. 3 వేల కోట్లతో కొనాలని నిర్ణయం తీసుకుంటే ఇప్పుడు రైతులు మిల్లర్ల వద్ద ధాన్యం దింపకుండా చేస్తోంది. తడిస్తే రైతులు ఇబ్బంది పడేలా, తెలంగాణ ప్రభుత్వంపై కోపం వచ్చేలా కుట్రలు చేస్తోంది అని మండిపడ్డారు.తెలంగాణ రైతాంగం బీజేపీ కుట్రలు గమనించాలి. నల్ల చట్టాలు తేలేదు కాని, నల్ల వ్యవసాయ చట్టాలు తెచ్చారు. బావులకాడ మీటర్లు పెట్టాలంటున్నారు. డిజీల్ ధరలు పెంచారు.

## రైతు సంఘర్షణ సభ ప్రచార పోస్టర్ విడుదల



మంచిర్యాల టౌన్, మే 05, ప్రజాపాలన : రైతు సంఘర్షణ సభ ఈ నెల 6వ తేదీన వరంగల్ లో జరగనున్న సభకు సంబంధించిన ప్రచార పోస్టర్ లను గురువారం కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పాల్గొననున్న రైతు సంఘర్షణ సమితి సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు పుదరి తిరుపతి, మాట్లాడుతూ వరంగల్ సభలో రాహుల్ గాంధీ పాల్గొంటారని తెలిపారు. సభకు మంచిర్యాల జిల్లా నుంచి ప్రేమ్ సాగర్ రావు, సురేఖ ల నాయకత్వంలో పెద్ద సంఖ్యలో తరలివెల్లనున్నట్లు వెల్లడించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు తీరని ద్రోహం చేస్తున్నాయని అభియోగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని అన్నారు. అకాల వర్షం వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల విషయంలో అనుసరిస్తున్న ధ్వంద ప్రమాణాలను విడనాడాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఉప్పలయ్య, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్ సంజీవ్, జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ వడ్డే రాజమౌళి, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు కౌన్సిలర్ రామగిరి బాణేష్, మహిళ జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు, కౌన్సిలర్ సల్ల మహేష్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు షేర్ పవన్, తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న నామ



మధిర మే 5 ప్రజా పాలన ప్రతినిధి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు టిఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత నామ నాగేశ్వరరావు గురువారం మధిర మండలంలో ఎమ్మెల్సీ, తెరాస జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజుతో కలసి పర్యటించి వివిధ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా మండలం లోని దేశినేనిపాలెం గ్రామంలో ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు నివాసానికి వెళ్లి ఆయన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రంగిశెట్టి మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మధిర పట్టణంలో ప్రముఖ వ్యాపార వేత్త కోనా జనార్దన్ రావు ఇంట్లో ఇటీవల శుభకార్యం జరుగగా వారి నివాసానికి వెళ్లి వారిని కలుసుకొని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మొండెం వెంకయ్య ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆత్కూరు గ్రామంలో ఇటీవల మరణించిన అబ్బూరి రామకృష్ణ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు అనంతరం అబ్బూరి రామకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు జిల్లా నాయకులు మల్లాది వాసు మధిర మున్సిపల్ చైర్మన్ మొండితోక లత జయకర్ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు పట్టణ పార్టీ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు రైతు బంధు మండల కన్వీనర్ చావా వేణు, మండల పార్టీ కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, కర్నాటి దుర్గాశ్రీనివాసరావుజవ్వాజి రంగారావు, కటికల సీతారామిరెడ్డి, చుంచు విజయ్, యర్రగుంట రమేష్, రావూరి రాము, బట్టా గోవింద రాజు, జెవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత: జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, మే 05, ప్రజాపాలన : బాల్యవివాహాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశానికి డి.సి.పి. అఖిల్ మహాజన్, జిల్లా సంక్షేమాధికారిణి ఉమాదేవి, జిల్లా బాలల సంరక్షణ కమిటీ చైర్మన్ వాహిద్లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోధించి, బాలలను విద్యావంతులు తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని పేర్కొన్నారు., అమ్మాయికి 18 సం॥లు, అబ్బాయికి 21 సం॥ల వయస్సు నిండిన తరువాత వివాహం చేయాలని తెలిపారు. బాల్య వివాహ నిరోధక చట్టాన్ని 1929లో రూపొందించి స్వాతంత్ర్యానంతరం సవరించి 2006లో బాల్య వివాహ నిషేధ చట్టాన్ని రూపొందించి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆచారాలు, మూఢనమ్మకాల పేరుతో వివాహలు చేయడం వలన బాలలు తమ జీవితాలను కోల్పోతారని, బాలికలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటారని, మాతా శిశు మరణాల సంఖ్య పెరుగుతుందని తెలిపారు. బాల్య వివాహం జరుగుతుందన్న విషయం తెలిస్తే వెంటనే పోలీసు, జిల్లా సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ కమిటీకి 1098 లేదా 100 నంబర్లలో సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. బాల్య వివాహాలను ప్రోత్సహించినా, అనుమతించినా, నిర్వహించిన, సహకరించిన, హాజరైన వారు నేరస్తులుగా పరిగణించబడతారని, జైలు శిక్ష లేదా 1 లక్ష రూపాయల జరిమానా విధించబడతాయని తెలిపారు. 2020 సం? నుండి జిల్లాలో దాదాపు 45 బాల్య వివాహాలను అధికార యంత్రాంగం నిరోధించడం అభినందనీయమని అన్నారు.

వివాహాలు జరిపించే సమయములో మత పెద్దలు తప్పనిసరిగా వధూవరుల వయస్సు ధృవపత్రాలను పరిశీలించి వయస్సు నిర్ధారణ తరువాత వివాహం జరిపించాలని తెలిపారు. బాల్య వివాహాల నియంత్రణ దిశగా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంలో బాల్య వివాహాల నియంత్రణపై జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆనంద్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వీధి బాలల సంరక్షణలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వీధి బాలలు, బడి బయట పిల్లలు, బాల కార్మికులను గుర్తించి జిల్లా బాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వారికి పునరావాసం, అవసరమైన వసతులు కల్పించడంతో పాటు విద్య అందించాలని తెలిపారు. అనంతరం బాల్య వివాహాల నియంత్రణపై గోడప్రతులు, పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి శ్యామలాదేవి, ఆయా మండలాల తహశిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, చైల్డ్ లైన్, జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టాన్ని పరిశీలించిన బీజేపీ నాయకులు



మంచిర్యాల బ్యూరో, (తాండూర్) మే05, ప్రజాపాలన:మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలాలను కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం బీజేపీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్బంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతులు పంట నష్టపోయి కష్టాల్లో ఉంటే, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, అధికారులు నిమ్మకునీరేత్తనట్టు వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం తెలంగాణలో అమలు కాకపోవడం వల్ల విపత్కర పరిస్థితులలో రైతులకు మేలు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వరి వేస్తె ఉరి అన్న ముఖ్యమంత్రితో రాష్ట్ర ప్రభుత్వమే వరి ధాన్యం కొంటుంది అనిపించిన ఘనత బీజేపీదే అని అన్నారు. తక్షణమే స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి, రైతులకు పంట నష్ట పరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల తరపున బీజేపీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నౌనూరి సుధీర్ గౌడ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పులుగం తిరుపతి,ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి చిరంజీవి, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు ఆనంద్, పుట్ట కుమార్, నాయకులు సోమయ్య, రాజు, అనీల్ మరియు పలుగురు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని సాధించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ వరుణ్ రెడ్డి**




ఆసిఫాబాద్ జిల్లా మే 05 (ప్రజాపాలనప్రతినిధి) :విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని ని ముందుకు సాగాలని జిల్లా అదనపు కలెక్టర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన ప్రేరణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకునే లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలని వాటిని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులు100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు సన్నద్ధమవ్వాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి సంజీవన్ కవితా, సంబంధిత శాఖల అధికారులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ గా జి.దేవేందర్



బెల్లంపల్లి మే 5 ప్రజా పాలన ప్రతినిధి: సింగరేణి కాలరీస్ బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ గా సిపి, కార్పొరేట్ జి ఎం గా పనిచేసిన జి, దేవేందర్, బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బదిలీ అయ్యారు.బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ గా పని చేస్తున్న బీ, సంజీవరెడ్డి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ గా బదిలీ అయ్యారు.

## మన ఊరు మన బడి వివరాలను ఆన్లైన్లో అప్ లోడ్ చేయాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల**



వికారాబాద్ బ్యూరో 05 మే ప్రజాపాలన : జిల్లాలో మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపట్టే పనుల అంచనాలను శనివారం లోగా ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రత్యేక అధికారులకు ఆదేశించారు.గురువారం మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టే వివిధ పనుల అంచనాల నివేదిక లపై ప్రత్యేక అధికారులతో కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మన ఊరు మన బడి కార్యక్రమం కింద 371 పాఠశాలను ఎంపిక చేయడం జరిగిందని వీటికి సంబంధించి శనివారం లోగా అంచనాల నివేదికలను అప్లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈనెల 10వ తేదీ లోపు పాలన పరమైన మంజూరు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఎంపిక చేయబడ్డ పాఠశాలల్లో చేపట్టే పనుల అంచనాలను కూడా రెండు రోజుల్లో అప్ లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంచనాల నివేదికలు లాభసాటి కొరకు కాకుండా న్యాయబద్ధంగా ఉండాలని సూచించారు. పాఠశాలలో 30 లక్షల లోపు పనులు చేపట్టవలసిన ఉంటే గ్రౌండింగ్ కు సిద్ధం చేయాలని ప్రత్యేక అధికారులు కల్పించారు. 30 లక్షల కంటే అధికంగా ఉండే పనులకు టెండర్లకు పిలవడం జరుగుతుందని ఆమె అన్నారు. పాఠశాలలో చేపట్టే పనులను ఇచ్చిన గడువు లోపు నిబద్ధతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రతినిధులు, పాఠశాల అభివృద్ధి కమిటీలతో సమావేశాలు నిర్వహించి పాఠశాల మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అతను కలెక్టర్ మోతిలాల్, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక దేవి, మండలాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు

## అనుమతి లేని పెట్రోల్ బంక్ నిర్మానాన్ని నిలిపి వేయాలి




బెల్లంపల్లి మే 5 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా నెన్నెల మండల కేంద్రంలో, గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండా, అక్రమంగా ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ కు చెందిన పెట్రోల్ పంపును నిర్మిస్తున్నారని అట్టి అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని గ్రామ సర్పంచ్ తోట సుజాత శ్రీనివాస్, పలువురు వార్డు సభ్యులు, అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గురువారం బెల్లంపల్లి పట్టణంలో లోని బాబు క్యాంప్ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ, నెన్నెల గ్రామ పంచాయతీ పరిధిలో ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ పెట్రోల్ బంక్ కొరకై అనుమతి లేని అక్రమ కట్టడాన్ని నిర్మిస్తున్నారని, నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని గ్రామ పంచాయతీ సభ్యులు తీర్మానం చేసి అక్రమ నిర్మాణం చేపట్టిన వ్యక్తికి, గ్రామ పంచాయతీ నుండి మూడు సార్లు నోటీస్ లు ఇవ్వటం జరిగిందని, అయినప్పటికీ అక్రమ నిర్మాణం నిలిపివేయలేదన్నారు. తప్పుడు ధ్రువ పత్రాలు చూపించి, ఎన్ఓసీ పొందడం జరిగిందని, ఈ అక్రమ నిర్మాణానికి డిటిసిపి లే అవుట్ గానీ, పర్మిషన్ కానీ లేదని, ప్రభుత్వం నియమాలని అనుసరించి అనుమతులు లేవని, అందువల్లే అక్రమ కట్టడాన్ని ఆపివేయాలని పలుమార్లు నోటీస్ లు ఇవ్వటం జరిగిందని అన్నారు, కానీ కొందరు అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణం యధావిధిగా జరుగుతుందని, దీనివల్ల గ్రామ పంచాయతీకి వచ్చే రాబడి రాకుండా నష్ట పోవాల్సి వస్తుందని మరియు ఇలాగే ఒదిలేస్తే గ్రామ పంచాయతీలో భవిష్యత్తులో మరిన్ని అక్రమ నిర్మాణాలు నిర్మించే అవకాశం ఉన్నందున, ఉన్నతాధికారులు స్పందించి పెట్రోల్ పంపు కోసం నిర్మించే అక్రమ కట్టడాన్ని నిలిపివేయాలని వారుకోరారు.ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ సుజాత శ్రీనివాస్,, వార్డ్ సభ్యులు గట్టు శివ లింగయ్య, కంపెల రమేష్, చొక్కాల నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెరాస పార్టీ కోసం నిరంతరం పాటు పడతాం



బెల్లంపల్లి మే 5 ప్రజా పాలన ప్రతినిధి:తెరాస పార్టీ కోసం, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మరోసారి గెలుపుకోసం బెల్లంపల్లి పట్టణం లోని మైనార్టీ వార్డ్ కమిటీ అధ్యక్షులం అందరం, నిర్విరామంగా కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన మైనార్టీ వార్డ్ కమిటీ అధ్యక్షులు అన్నారు. గురువారం స్థానిక తాపీ సంఘం భవనం లో ఏర్పాటుచేసిన మైనారిటీ వార్డ్ కమిటీ అధ్యక్షుల సమావేశంలో వారు మాట్లాడారు, బెల్లంపల్లి పట్టణంలో మైనారిటీల అభివృద్ధి కోసం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అందించడానికి ఎంతో కృషి చేస్తున్నారని, బెల్లంపల్లిలో ఉన్న మైనారిటీ నాయకులు, అందరము ఎమ్మెల్యే గెలుపు కోసం మరియు టిఆర్ఎస్ పార్టీ కోసం నిరంతరం పని చేస్తామని వారన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హాజరై పట్టణంలోని మైనార్టీ వార్డు అధ్యక్షులను ఆయన శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనారిటీ అధ్యక్షులు ఎండి ఎజాజ్, కో అప్షన్ సభ్యులు వాజిద్,సాజిద్, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు ఎండీ అన్వర్, పట్టణంలోని1వ వార్డు అధ్యక్షులు ఖలీల్,2వ వార్డు అధ్యక్షులుఉల్ఫాత్,4వార్డు అధ్యక్షుడు అబ్దుల్ రహీం, 5వార్డు అధ్యక్షులు యాసీన్,7వ వార్డు అధ్యక్షులుసాదిక్, 10,11,18,19,21,26,27,28 వ వార్డు అధ్యక్షులు హమీద్, వహీద్, రహేమతుల్లా ఖాన్, షాకీర్ , అల్తాఫ్, అంజాద్, పేంటు, షరీఫ్,తదితరులు పాల్గొన్నారు.

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-

13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-

14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-

15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

## షర్మిల సభకు భారీగా తరలిన వైయస్సార్ తెలంగాణ కార్యకర్తలు



మధిర మే 5 ప్రజా పాలన ప్రతినిధి తెలంగాణ రాష్ట్రంలో రాజన్న రాజ్యాన్ని స్థాపించడం కోసం వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినాయకురాలు వైయస్ షర్మిల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్ర గురువారం నాటికి వేయి కిలోమీటర్లు పూర్తయింది. ఈ సందర్భంగా సత్తుపల్లి పట్టణంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ఆ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్కినేని సుధీర్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల ప్రసాదరావు నాయకత్వంలో నియోజకవర్గ ఇన్చార్జిలు మండల అధ్యక్షులు సహకారంతో జిల్లా నలుమూలల నుండి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అభిమానులు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ వాహనాల్లో సత్తుపల్లికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా లక్కినేని సుధీర్ మద్దెల ప్రసాదరావు మాట్లాడుతూ జిల్లాలో వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్ర నాయకులు కార్యకర్తలు సహకారంతో విజయవంతంగా కొనసాగుతుందన్నారు. షర్మిల పాదయాత్రకు గ్రామ గ్రామాన ప్రజలు స్వచ్ఛందంగా ఎదురేగి బ్రహ్మరథం పట్టారని వారు తెలిపారు. పాదయాత్ర ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకున్న వైఎస్ షర్మిల ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వివిధ సభల ద్వారా ప్రశ్నించడం జరిగిందన్నారు. జిల్లాలో వైఎస్ షర్మిల పాదయాత్ర విజయవంతం కావటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. సభకు తరలి వెళ్లిన వారిలో వాకా వీరారెడ్డి, సామినేని రవి, ఐలూరి ఉమా మహేశ్వరరెడ్డి, మౌలానా,వైవిడి రెడ్డి వల్లూరి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 06, మే 2022

# ఏది మంచో ఏది కాదో తెలంగాణకు తెలుసు!

తెలంగాణాది ప్రత్యేక అస్తిత్వం. భిన్న ఆలోచనా ధోరణలు ఇక్కడ సంగమిస్తాయి. విభిన్న రాజకీయ, తాత్విక చింతనలు ఇక్కడ చిగురిస్తాయి. సగటు మనిషే వీటిని నిలబడెతాడు. పడగొడతాడు. పట్టించుకోకపోవడం అనేది ఉండదు. ఆయా ఆలోచనా ధారల సత్తువను బట్టి వాటి ఉనికి ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం తెలంగాణలో విభిన్న రాజకీయ ఆలోచనలు పారుతున్నాయి. ఇంతకు ముందు లేని నినాదాలు వినిపిస్తున్నాయి. కొన్నాళ్ల కిందటి వరకు ఉన్న రాజకీయ ఆలోచనలు వేరు. ఇప్పుడు పరిస్థితి వేరు. కాంగ్రెస్, కమ్యూనిస్టుల ఆలోచనల కాలం 1920ల నుంచి 2000 సంవత్సరం వరకు కొనసాగింది. ఆ తర్వాత వచ్చిన టీడీపీ ప్రభావం తెలుగు సమాజంపై ఉన్నది. 2001 నుంచి తెలంగాణ తన స్వీయ అస్తిత్వం కోసం సరికొత్త భావజాలాన్ని తెరపైకి తెచ్చింది. బలమైన సాంస్కృతిక వారధిని ఏర్పాటు చేసుకున్నది. భావజాలాన్ని సగటు మనిషి దాకా తీసుకెళ్లింది. దీనికి భూమిక టీఆర్ఎస్. ఆయా సందర్భాల్లో ఆయా రాజకీయ ఆలోచనలు బలంగా వచ్చి నిలబ్డడాయి. కొన్ని దిక్సూచిలా మారాయి. కాల పరీక్షకు తట్టుకోలేనప్పుడు నిలిచిపోయాయి. ఇంకాస్త వెనుకటి చరిత్రలోకి వెళ్తే మరిన్ని విషయాలు అర్థం అవుతాయి. దక్కన్ పీఠభూమిలో జైనం, ఆ తర్వాత వచ్చిన బౌద్ధం గత కాలపు సామాజిక మలినాలను తుడిచి వేయగలిగాయి. పాట, మాట, ఆచరణ ద్వారా, సగటు మనిషి కేంద్రంగానే ఈ రెండూ పని చేశాయి. ఆ తర్వాత క్రీ.శ.11 శతాబ్దంలో బసవేశ్వరుని విజ్ఞాన ప్రసరణ తెలంగాణలో జరిగింది. ఈ తాత్విక ఆలోచనల పరంపర తెలంగాణను బాగా ప్రభావితం చేసింది. అందుకే ఇక్కడ పాల్కుర్కి సోమనాథుడు ప్రశ్నించే కవిగా ఆవిర్భవించాడు. తన సాహిత్యం ద్వారా సరికొత్త ఆలోచనను ఉత్పత్తి చేశాడు. ఇవన్నీ అటు తర్వాత దక్కన్‌లో సంభవించిన చాలా మార్పులకు భూమికను ఇచ్చాయి. ఈ తాత్విక చింతనలే పలు రూపాల్లో వ్యక్తం అయ్యాయి. వీటన్నింటిలోనూ అంతర్లీనంగా బలంగా ఉన్నది సమాజ ఏకోన్ముక ఆకాంక్ష. ప్రస్తుతం తెలంగాణలో విభిన్న రాజకీయ ఆలోచనాపరులు తమ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్తున్నారు. రాజ్యాధికార యాత్ర పేరుతో బీఎస్పీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాదయాత్ర చేస్తున్నారు. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ యాత్ర చేస్తున్నారు. మరో వైపు భారత రాజ్యాంగాన్ని పట్టుకుని డిఎస్పీ ఆధ్వర్యంలో విశారదన్ పాద యాత్ర చేస్తున్నారు. ఈ యాత్రలన్నీ తామే అధికారంలోకి వస్తామని, సగటు మనిషే తమ కేంద్రమని అంటున్నాయి. హిందువులంతా ఒక్కటేనని బీజేపీ అంటున్నది. బహుజనులకే అధికారం అంటున్నారు బహుజనవాదులు. ఈ ఆలోచనాధారలన్నీ పల్లెల్లో ప్రవహిస్తున్నాయి. జనం కూడా వినీవిననట్లే కన్పిస్తున్నారు. సహజంగానే రాజకీయ పార్టీల సభలకు, యాత్రలకు జనాలు వస్తారు పోతారు. కానీ ఇక్కడ సాగుతున్నవి విభిన్నమైన ఆలోచనా స్రవంతులు. బయటికి వీటి రూపం, సారం స్పష్టంగా కన్పించక పోవచ్చు. కానీ ప్రభావాలు లేకుండా పోవు. ఒకప్పుడు మార్క్స్, లెనిన్, మావో పేర్లను, నినాదాలను పులుముకున్న పల్లెటూళ్ల గోడల నేడు పూలే, అంబేద్కర్‌ల ఆలోచనా విధానం వర్ధిల్లాలని నినదిస్తున్నాయి. బీజేపీ, మోదీల పోస్టర్లూ దర్శనమిస్తున్నాయి. దేశం, దేశభక్తి, రాజ్యాంగం, వాటి రక్షకులం తామేనంటున్నాయి. అంతే కాదు, ఎనిమిదేళ్ల కింద తెలంగాణనే ఓ సాంస్కృతిక శిబిరం అయినట్లు ఇప్పుడు బహుజన రాజకీయ ఆలోచనా పరులూ ధూంధాంలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర రాజధానిలో ఇటీవల బహుజన ధూంధాం నిర్వహించారు. 1990ల కంటే ఇప్పుడు బహుజన స్వరం భిన్న మార్గాల్లో విన్పిస్తున్నది. ఈ వేదిక పైకి గద్దర్, విమలక్క రావడమే దీనికి ఉదాహరణ అని నిర్వాహకులు అన్నారు. విప్లవ రాజకీయ శిబిరాన్ని దాటి బహుజన రాజకీయమే అసలైందని అందరూ గుర్తిస్తున్నారనేది వీరి వాదన. ఈ విభిన్న భావజాలాల్లో బీజేపీకి సాంస్కృతిక వారధి లేదు. ఉత్పత్తి కులాల ప్రజల ఆట, పాట, మాటను తన రాజకీయ ఆలోచనా ధోరణిలోకి మార్చుకోవడంలో ఆ పార్టీ ఇంకా వెనుకబడే ఉంది. అయితే భావవ్యాప్తి చేసుకుంటూ పోవడంలో మాత్రం ఓ అడుగు ముందే ఉన్నది. ఇక టీఆర్ఎస్ అటు భక్తినీ ఇటు తమ ప్రత్యేక ఉద్యమ వారసత్వాన్నీ నమ్ముకున్నది. ఇక కాంగ్రెస్ పార్టీ పాత ఆలోచనలతో అట్లాగే ముందుకు వెళ్తున్నది. ఇట్లా విభిన్న రాజకీయ విధానాలను ప్రజల ముందు పెడుతున్న వారందరినీ ప్రజలు నమ్మవచ్చు, నమ్మకపోనూవచ్చు. ఎందుకంటే వెయ్యేళ్ల నుంచి తెలంగాణ నిరంతరం ఏదో రాజకీయ, తాత్విక సంఘర్షణకు వేదిక అవుతూనే ఉన్నది. ఎన్ని సరికొత్త రాజకీయ ఆలోచనా రీతులు వచ్చినా షరతులు వర్తిస్తాయనే వాతావరణం కూడా ఇక్కడ ఉన్నది. మునుపెన్నడూ లేని కొన్ని అంశాలు ఏడున్నరేళ్ల కాలంలో తెలంగాణ ప్రజల అనుభవంలోకి వచ్చాయి. కాబట్టి ఆ మేరకు దాన్ని గుర్తించాల్సి ఉంటుంది. అయితే తమ భావజాలం విజయవంతం చేసుకోవాలంటే సగటు మనిషే దాన్ని ఆదరించాలి. తమకు ఏది మంచిదో కాస్త కష్టం అయినా తెలంగాణ సులభంగానే గుర్తిస్తుంది. ఎందుకంటే ఇది వీరశైవుల నేల. అయితే 'ఏదీ శాశ్వతం కాదు... ప్రతిదీ మారుతూ ఉంటుంది' అనే బుద్ధుని మాటను అందరూ గుర్తుంచుకోవాలి.

# జలసేద్యమే సిరులకు సరైన మార్గం!



తెలంగాణ రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం నేపథ్యంలో అందుబాటులోకి వచ్చిన సాగునీటి సౌలభ్యం ఫలితంగా సాగు విస్తీర్ణం ఊహించని స్థాయిలో పెరిగింది. దాంతో వరిసాగు ద్వారా ధాన్యం దిగుబడి ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయింది. ఈ కారణంగా వర్తమాన యాసంగి సీజన్‌లో తెలంగాణ రైతాంగానికి గందరగోళ పరిస్థితి ఎదురయ్యింది. ఈ పరిస్థితుల నుంచి తెలంగాణ రైతాంగానికి తాత్కాలిక ఉపశమనం అందిస్తూనే, భవిష్యత్తులో ఈ సమస్య పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన దీర్ఘకాలిక చర్యల విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక ఆచరణాత్మక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు పరిచే పనిలో నిమగ్నమయ్యింది. ఈ రెండంచెల పాలసీలో భాగంగా ఒకటి వరికి బదులుగా వంటల మార్పిడికోసం ఇతర పంటలవైపుకు రైతులను ప్రోత్సహించటం, రెండు పూర్తి స్థాయిలో సాగుపద్ధతులనే మార్చుకునేందుకు ప్రత్యామ్నాయ విధానాలను అందుబాటులోకి తీసుకురావడం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది. ఈ రెండంచెల విధానంలో పంటల మార్పిడికి సంబంధించినంతవరకు పత్యేకించి ఆయిల్ పామ్ సాగును పెద్దయెత్తున ప్రోత్సహించాలని, సాగు పద్ధతిని మార్చుకునే విభాగానికి సంబంధించి ఆధునిక జలసేద్యంలో భాగమైన 'అక్వాకల్చర్'ను ప్రమోట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది. ఈ రెండంచెల సాగు విధానాల అమలు ద్వారా తెలంగాణలో ప్రస్తుతం వరిపంట సాగుచేస్తున్న మొత్తం విస్తీర్ణంలో కనీసం 25లక్షల ఎకరాలను రానున్న మూడేళ్ల కాలపరిమితిలో వాణిజ్య పంటలవైపు మళ్ళించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు చెబుతున్నారు. ఆయిల్ పామ్ సాగుకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే ఒక పూర్తిస్థాయిలో కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని అమలు జరుపుతున్నది. రాష్ట్రంలో ఇప్పటికే 53,455 ఎకరాల విస్తీర్ణంలో ప్రయోగాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న ఆయిల్ పామ్ సాగు మంచి ఫలితాలను సాధించినట్లు ఉద్యానవనశాఖ అధికారులు చెబుతున్నారు. ఆశాజనకంగా నిరూపితమైన ఈ ఫలితాల నేపథ్యంలో రైతులు ఆయిల్‌పామ్ సాగుపట్ల ఇప్పుడిప్పుడే ఆసక్తిని కనబరుస్తున్నారని అంటున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు వర్తమాన బడ్జెట్‌లో వెయ్యికోట్ల భారీ నిధులను కేటాయిస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. రాష్ట్ర ఉద్యానవనశాఖ పర్యవేక్షణలో అమలుపరుస్తున్న ఆయిల్‌పామ్ సాగు ప్రణాళికలో భాగంగా రాష్ట్రంలోని 18 జిల్లాలనుంచి ఎంపిక చేసిన దాదాపు 206 రెవెన్యూ మండలాల పరిధిలో సుమారు రెండున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరిపంటకు బదులుగా ఈ సంవత్సరం (202223) ఆయిల్‌పామ్‌ను సాగులోకి తీసుకురావడానికి ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇదే పద్ధతిలో వచ్చే ఆర్థిక సంవత్సరం (202324)లో ఏడు లక్షల ఎకరాలు, తదుపరి ఆర్థిక సంవత్సరంలో (202425)లో మరో పదిలక్షల ఎకరాలను పంటమార్పిడికి ప్రోత్సహించడం ద్వారా రానున్న మూడేళ్ల కాలపరిమితిలో రాష్ట్రంలో మొత్తం 20లక్షల ఎకరాల భారీమొత్తంలో వరి పంట పొలాలను ఆయిల్‌పామ్ తోటలుగా మార్చివేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్ల కాలపరిమితిలో ప్రతి ఎకరా ఒక్కింటికి పదివేల రూపాయల రైతుబంధు పెట్టుబడి సహాయానికి అదనంగా మరో 36వేల రూపాయల పెట్టుబడి ప్రోత్సాహకాన్ని ప్రతిరైతుకు అందిస్తున్నది. ఆయిల్‌పామ్ సాగులో ప్రతిబంధకాల్లో ప్రధానమైన రెండింటి విషయంలో రైతులు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ఒకటి వరిపంటకంటే ఆయిల్‌పామ్ సాగులో ఆదాయం పెద్దగా మించకపోవడం, రెండోది ఆయిల్‌పామ్ సాగులో పంటదిగుబడి ప్రారంభం కావడానికి కనీసం నాలుగైదేళ్ల కాలవ్యవధి పడుతుండటం. ఈ కారణాల వల్ల ఈ పంటమార్పిడి కాలానికి తమ ఆదాయాలను నష్టపోతామని రైతులు సంశయిస్తున్నారు. వరిపంట నుంచి సాగుపద్ధతిని మార్చుకునేందుకు సిద్ధపడుతున్న రైతులను ఆకర్షించే ప్రధాన అంశాల్లో వరిపొలాలను సులభంగా కొత్తవిధానానికి తయారుచేసుకునే వెసులుబాటు, సాగుచేయడంలో శారీరక శ్రమ తక్కువగా ఉండటం, తమ ఉత్పత్తులకు దేశీయంగానూ విదేశాలలోనూ మార్కెటింగుకు డిమాండు ఉండటం... వీటితోపాటుగా వరిపంటల ద్వారా సమకూరే ఆదాయాలతో పోల్చుకున్నప్పుడు అధికమొత్తాలను ఆర్జించుకోగలిగే అవకాశాలుండటం లాంటివి ముఖ్యమైనవి. రైతులు ఈ అంశాలను కచ్చితంగా పరిగణలోకి తీసుకుంటారని పంటలమార్పిడిపై పరిశోధనల ఆధారంగా వెలువరించిన పలు అధ్యయన నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో వరిపంటకు బదులుగా ఆ పొలాలను స్వల్పంగా మార్పులు చేర్పులు చేసుకోవడం ద్వారా, వరిపంటకంటే అనేకరెట్లు అధికమైన ఆదాయాలను సమకూర్చగలిగే 'ఆక్వా కల్చర్'ను అందుబాటులోకి తీసుకురావడం, ఆ దిశలో రైతాంగాన్ని ప్రోత్సహించడవే ఉత్తమమైన ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇదే అంశంపై ముఖ్యమంత్రి సూచనమేరకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సోమేష్ కుమార్ అధ్యక్షత అత్యున్నతస్థాయి అధికారుల సమావేశం జరిగింది. ఇందులో తెలంగాణ రాష్ట్రంలో వరిపంటను అధికంగా ఆశ్రయిస్తున్న ఏడు జిల్లాలలో (నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, గద్వాల) కనీసం ఐదు లక్షల ఎకరాల విస్తీర్ణంలోని వరిపొలాలను 'ఆక్వాకల్చర్' సాగుపద్ధతికి మార్చాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు, విధివిధానాలు రూపొందించాల్సి ఉంది. సాంప్రదాయ సాగువిధానాలకు భిన్నమైన పద్ధతులు ఏవైనా అవి ప్రయోగాత్మకంగా నిరూపితమయ్యేవరకూ తెలంగాణ రైతాంగం అంత సులభంగా వాటిపట్ల ఆకర్షితం కాదని గతంలో అనేక సందర్భాల్లో స్పష్టమయ్యింది. అందువల్ల వరిపొలాలను 'ఆక్వాకల్చర్' పద్ధతిలో చేపల లేదా రొయ్యల చెరువులుగా మార్పులు చేసే ప్రతిపాదనల విషయంలో తెలంగాణ రైతుల్లో విశ్వాసం నింపడం కత్తి మీద సాములాంటిదే! తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొని ఉన్న సాగునీటి సౌకర్యాలు, వ్యవసాయరంగంపై ఇటీవలికాలంలో పెరుగుతున్న ఒత్తిడి, వరిధాన్యం సేకరణ విషయంలో జాతీయస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులు, రైతుల ఆదాయాలను గరిష్ఠస్థాయికి పెంచాలని ప్రభుత్వాలు నిర్దేశించుకున్న లక్ష్యాలు, తదితర పరిస్థితుల నేపథ్యంలో పరిశీలించినప్పుడు, తెలంగాణలో పంటల విధానాల్లో మార్పులను ఆశ్రయించడం ఆచరణలో అసాధ్యమేమీకాకపోవచ్చు. అందువల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడి రైతుల్లో ఆర్థిక పరిపుష్టిని నింపడంతోపాటుగా, రాష్ట్రంలో వరిసాగును నియంత్రించేందుకు ప్రత్యామ్నాయంగా 'ఆక్వాకల్చర్'ను ప్రోత్సహించాలని సంకల్పించడం ఆహ్వానించదగిన పరిణామమే! తెలంగాణలో వరిసాగును సంవత్సరంలో రెండువంటలుగా పండిస్తున్న రైతులు అనుకూలమైన పరిస్థితుల్లో ఒక ఎకరానికి సగటున లక్షరూపాయల నికర ఆదాయాన్ని సంపాదిస్తున్నట్లు అనధికారిక అంచనాలున్నాయి. ఇదే ఒక ఎకరంలో 'ఆక్వాకల్చర్' విధానంలో రొయ్యలను సాగుచేస్తున్న ఆంధ్రా రైతులు అన్ని ఖర్చులు పోను సగటున ఐదు నుంచి ఆరులక్షల నికరలాభాన్ని ఆర్జిస్తున్నారు. అయితే వరిసాగు, ఆక్వాసాగులకు సంబంధించి ప్రారంభ పెట్టుబడి విషయంలో చాలా తేడాలు ఉంటాయి. ఒక ఎకరం విస్తీర్ణంలో 'ఆక్వాకల్చర్' పద్ధతిలో రొయ్యలను పెంచడానికి ప్రతి పంటకు కనీసం నాలుగు నుంచి ఐదులక్షల పెట్టుబడి అవసరం ఉంటుంది. అయితే వరిపంటల సాగులాగానే రొయ్యల సాగులోనూ ప్రతిపంటకు సంబంధించిన కాలపరిమితి మూడు నుండి నాలుగు నెలలు పడుతుంది. ఈ లెక్కన సంవత్సరంలో గరిష్ఠంగా అక్వాకల్చర్ పద్ధతిలో మూడుపంటలను పండించే అవకాశాలున్నాయి. అందువల్ల మారిన పరిస్థితుల నేపథ్యంలో భూమిని సాగుచేయడం కంటే రైతాంగానికి జలసేద్యమే అనేక రెట్లు లాభసాటిగా ఉంటుందనడంలో ఎలాంటి సందేహాలకు తావులేదు. అయితే సాంప్రదాయ వ్యవసాయ విధానాలకు అలవాటుపడిన తెలంగాణ రైతాంగాన్ని సేద్యపు పద్ధతుల మార్పుదిశలో ఆకర్షించేందుకు, ముఖ్యంగా 'ఆక్వాకల్చర్' వైపు మళ్లించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించగలిగే ప్రోత్సాహకాలే ప్రధాన భూమికను పోషించనున్నాయి.

# అశోకుని నాటికీ నేటికీ అభివృద్ధి మార్గం ఒక్కటే!

ఏదేశమైనా ఆర్థికాభివృద్ధి పంథాలో ముందుకు దూసుకొని పోవాలంటే అక్కడ మౌలిక సదుపాయాలు కచ్చితంగా ఉండాలి. వాటిలో నీటి వసతి, విద్యుత్ సరఫరా, రవాణా వ్యవస్థ, విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ... వీటిని అత్యంత ముఖ్యమైనవిగా పరిగణిస్తారు. వీటితో పాటు పరిపాలన దక్షత ఎంతో ప్రధానమైంది. గతంలోకి వెళ్ళితే, ఆనాడు అశోకుడు (273-232బీసీ) అపారమైన పరిపాలనా దక్షతతో రాజమార్గాలను ఏర్పాటు చేసి, వాటికి ఇరువైపులా బాటసారులకు నీడ నిచ్చే చెట్లను నాటి, దాహం తీర్చుకోవటానికి మంచినీటి బావులను కూడా తవ్వించాడు. ఉద్యానవనాలు, వైద్య చికిత్సాలయాలు, విద్యాసంస్థల ఏర్పాటుతోపాటు, అడవుల పెంపకాన్ని కూడా చేపట్టాడు. ఆనాడు అశోకుడు మౌలిక సదుపాయాల నిర్వహణపై పెట్టిన శ్రద్ధ నేటి ఆధునిక సమాజ అభివృద్ధిలోనూ అంతే కీలకమైనది. నీరు మానవ శ్రేయస్సుకు ప్రాథమికమైన పరిమిత భర్తీ చేయలేని సహజ వనరు. ఇది స్థిరమైన అభివృద్ధిలో ప్రధానమైనది. సామాజిక, ఆర్థిక అభివృద్ధికి, ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలకు, మానవ మనుగడకు కీలకమైనది. వ్యాధి తీవ్రతను తగ్గించి, ప్రజల ఆరోగ్యం, సంక్షేమం, ఉత్పాదకతను మెరుగుపరచడానికి ముఖ్యమైనది. ఇది వాతావరణ వ్యవస్థకు, మానవ సమాజానికి, పర్యావరణానికి మధ్య కీలకమైన అనుసంధానంగా పనిచేస్తుంది. అయితే, నీరు స్థిరమైన అభివృద్ధికి తీవ్రమైన సవాలుగా మారిపోతున్నది. 2025 నాటికి ప్రపంచ జనాభాలో మూడింట రెండొంతుల మంది నీటి ఒత్తిడి ఉన్న దేశాల్లో నివసించబోతున్నారు. కాబట్టి, నీటి నిర్వహణ చర్యలను కట్టుదిట్టంగా అమలుపర్చవలసిన అవసరం ఉంది. ఒక దేశంలో తలసరి విద్యుత్ వినియోగం ఎంత ఎక్కువగా ఉంటే, అక్కడి ప్రజల జీవన ప్రమాణాలు కూడా అంత ఎక్కువగా ఉన్నాయి అని అర్థం. అభివృద్ధి నిర్మాణంలో చిన్న సూది నుండి పెద్ద పరికరం వరకు తయారీలో విద్యుత్ పోషించిన పాత్రను వెలకట్టడం అసాధ్యం. ఆధునిక యుగంలో జీవితమంతా నిత్యం విద్యుత్ వినియోగంపైనే ఆధారపడి ఉంది. విద్యుత్ సరఫరాలో ఏ మాత్రం అంతరాయం ఏర్పడినా ఎక్కడి పనులు అక్కడే ఆగిపోతాయి. ఇది మరీ భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశానికి ఆర్థికపరంగా గొడ్డలిపోటు లాంటిది. ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి నిత్యం ప్రజల ప్రయాణ అవసరాలు, వస్తువుల రవాణా అవసరాలను తీర్చడంలో రోడ్లు పురాతన కాలం నుంచి నేటి వరకు ప్రముఖ పాత్రను వహిస్తున్నాయి. ఈ మార్గాలు దేశ ఆర్థికాభివృద్ధికి, వృద్ధి రేటుకు కీలకమైన సూచిక అని చెప్పక తప్పదు. ఈ మార్గాలు సక్రమంగా లేకపోతే ప్రజల జీవన విధానమే కాకుండా వస్తువుల రవాణా వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుంది. తద్వారా, దేశం ఆర్థికంగా కోలుకోని స్థితిలోనికి జారుకుంటుంది. విద్య అనేది మంచి చెడులు, ఉద్యోగ అవకాశాలు, శాస్త్ర సాంకేత



అభివృద్ధి, ఆర్థిక వృద్ధి, రాజకీయ భాగస్వామ్యం వంటి అంశాల సంబంధాల సంభావిత అన్వేషణను అందించటంలో ముఖ్య పాత్రను పోషిస్తుంది. అంతేకాకుండా, ఇది జాతీయ దృక్పథం పెంపొందించటానికి, మానవ హక్కులు, మానవ అభివృద్ధి లాంటి రాజ్యాంగ విషయాలను తెలుసుకోవటానికి మార్గాలను సుగమం చేస్తుంది. మానవాళి మనుగడకు విద్య యొక్క పాత్ర అసమానమైంది. ఆరోగ్యానికి వనరుల కొరత ప్రతిచోటా సమస్యగానే ఉంది. ఆరోగ్య కేంద్రాల నాణ్యతను మెరుగుపరచవలసిన అవసరం ఎంతో ముఖ్యం. అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని దాదాపు సగం మంది తీవ్ర పేదరికం, దుర్భర పరిస్థితులలో జీవిస్తున్నారు. మద్యం, మాదకద్రవ్యాల వినియోగం, హింస, రోడ్డు ప్రమాదాలు ప్రతి రోజు సర్వసాధారణం. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేసి ప్రజారోగ్యానికి ప్రాధాన్యతను ఇవ్వాలి. అలాకాని పక్షంలో, దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడే చాలా మానవ పనిదినాలను కోల్పోవలసి వస్తుంది. పారిశ్రామిక వృద్ధి, అధిక జనాభా కారణంగా పర్యావరణ క్షీణత త్వరితమవుతుంది. సంవత్సరాలుగా, సహజ వనరుల విచక్షణారహిత దోపిడీ పర్యావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. పర్యవసానంగా, విస్తృతమైన అటవీ నిర్మూలన, వన్యప్రాణుల క్షీణత, ఇతర ప్రతికూల పర్యావరణ పరిణామాలు ఏర్పడతాయి. వీటిని అధిగమించటానికి కఠిన చర్యలు తీసుకోవాలి. సమర్థవంతమైన పరిపాలనా వ్యవస్థ అంటే లభ్యమవుతున్న వనరులను సక్రమంగా వినియోగించటం, వ్యవసాయాన్ని వృద్ధి చేయటం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించటం, న్యాయాన్ని సమకూర్చటం, శాంతిభద్రతలను కాపాటడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు, ఆదాయం పెరిగే విధంగా సకాలంలో నిర్ణయాలు తీసుకోవటం. ఎప్పుడైతే వీటికి విఘాతం కలుగుతుందో అప్పుడు ఆర్థిక వ్యవస్థ పూర్తిగా గాడితప్పి చిన్నాభిన్నమవుతుంది. ఏ దేశంలోనైన ఆర్థిక వృద్ధి బాగుండాలంటే ఆ దేశంలో పెట్టుబడి పెట్టే సంస్థలకు కావలసిన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలి. అక్కడ సమర్థవంతమైన పరిపాలనా వ్యవస్థ కూడా ఉండాలి. అప్పుడే ఆ సంస్థలు పెట్టుబడులు పెడతాయి. తద్వారా ప్రజల జీవన ప్రమాణాలు, ఆదాయం, యువతకు ఉద్యోగ అవకాశాలు మెండుగా పెరుగుతాయి. దేశ ఆర్థిక వృద్ధి పెరుగుతుంది.

## ఎం కె ఆర్ ఫౌండేషన్ శిక్షణ తరగతులను పరిశీలించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం మార్చి 5 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని గురునానక్ కళాశాలలో ప్రభుత్వ ఉద్యోగాల సాధనకై అభ్యర్థులకు ఎంకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణ తరగతులను పరిశీలించి, అభ్యర్థులనుద్దేశించి ప్రసంగించిన ఎమ్మెల్యే, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి . అనంతరం అభ్యర్థులతో మాట్లాడుతూ యువత స్వయంకృషితో ఎదగాలని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి వారి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండి ఆనందంగా జీవనం గడపాలని ప్రతి ఒక్కరూ ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల గౌరవాన్ని కాపాడే విధంగా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణ రెడ్డి, ఫౌండేషన్ కార్యదర్శి జేర్కోని రాజు మండల పార్టీ అధ్యక్షుడు చిలక బుగ్గ రాములు, ఎంపీటీసీ భరత్ రెడ్డి, టిఆర్ఎస్వి రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కట్టెల కిష్టయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి



ఇబ్రహీంపట్నం మార్చి 5 ప్రజాపాలన ప్రతినిధి:సిపిఎం పార్టీ పోల్కంపల్లి గ్రామ సీనియర్ నాయకులు కామ్రేడ్ కట్టెల కిష్టయ్య ప్రథమ వర్ధంతి సభను బుధవారం రాత్రి పోల్కంపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది కట్టెల కిష్టయ్యను స్మరిస్తూ ప్రజానాట్యమండలి కళాకారులు పాడిన అమరవీరుల గీతాలు అందరిని ఆకర్షించాయి. ముందుగా పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు కట్టెల కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కామ్రేడ్ కట్టెల కిష్టయ్య స్ఫూర్తితో పాలకుల ప్రజావ్యతిరేక విధానాలపై కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, అన్ని రంగాల ప్రజలు ఉద్యమించాలని లిసిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ లి పిలుపునిచ్చారు. మోడీ పాలనలో రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. వామపక్షాలు లేనిదే దేశానికి భవిష్యత్తు, ప్రపంచానికి మార్గనిర్దేశకత్వం ఉండదని స్పష్టం చేశారు. దేశ స్వాతంత్ర్యానంతరం అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగ పరిషత్ ఏర్పడింది నాలుగు ముఖ్య సూత్రాలపై దేశం నడుస్తుందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ మూల సూత్రాలను దెబ్బతీస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మతోన్మాదంతో దేశాన్ని రావణకాష్టంగా మార్చుతుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్ డీజిల్ ఇతర నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. మహిళలు, విద్యార్థినిలపై అఘాయిత్యాలు పెరిగాయని చెప్పారు. భవిష్యత్తులో బలమైన ప్రజా ఉద్యమాల ద్వారా వామపక్షాలు ముందుకు సాగుతాయని తేటతెల్లం చేశారు. సిపిఎం పార్టీరంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్లి మాట్లాడుతూ...రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైంది అన్నారు. దళితులకు 3 ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితబంధు, ఉద్యోగ నియామకాలు వంటి అనేక హామీలను నెరవేర్చకుండా ప్రజలను ఇంకా మభ్యపెడుతూనే ఉందన్నారు. పేదలకు పంచడానికి భూములు లేవంటున్న ప్రభుత్వం వన్ మరి పెట్టుబడిదారులకు వందల ఎకరాల భూములు ఎట్లా కట్టపెడుతుందని ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లాలో ఇంటి స్థలాలు, ఇల్లు లేక అనేక మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. కట్టెల కిష్టయ్య నికార్సయిన కమ్యూనిస్టుగా నిత్యం ప్రజలను పలకరిస్తూ ప్రజలలో మమేకమై పోరాటాలకు ప్రజలను సమీకరించడం లో ఎంతో కృషి చేసే వారని కొనియాడారు. సిపిఎం పార్టీ కట్టెల కిష్టయ్య కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీయం జిల్లా కార్యవర్గ సభ్యులు బి.సామేల్, మండల కార్యదర్శి సిహెచ్ జంగయ్య, మండల కార్యవర్గ సభ్యులు పి జగన్, ఎం లింగస్వామి మండల కమిటీ సభ్యులు ఏ వెంకటేష్ , కన్వీనర్ గ్రామ కార్యదర్శి సిహెచ్ నరసింహ, ఎస్డీ ఉస్మాన్, మాజీ వైస్ ఎంపీపీ కే.శేఖర్ రెడ్డి, శాఖ కార్యదర్శులు ఏ.నర్సింహా, జి.అశోక్, పి. వెంకటేష్, పి స్వామి, కట్టెల లక్ష్మణ్, గూడెం నర్సింహా, కంబాలపల్లి ఇస్తారి, ప్రజానాట్యమండలి అంగళ్ళ భాస్కర్, జిల్లా కార్యదర్శి గడ్డం గణేష్, మండల కార్యదర్శి పి.ధనేశ్వర్, ప్రజానాట్యమండలి గ్రామ కార్యదర్శి కే.వెంకటేష్, ఎ.పాండు, కే.మహేష్, కే.ధనంజి, ఐద్వా మండల అధ్యక్షురాలు పి.మున్నీ, డీవైఎఫ్ఐ నాయకులు వర్కాల శివ, కే. బాలరాజ్ మాద్గుల కర్ణాకర్ రెడ్డి, ఏ. పాండు యాదయ్యా, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆప్తమిత్రుడికి ఆత్మస్థైర్యం

**ఉద్యమ సహచరుడికి బత్తుల పరామర్శ..**



పాలేరు మే 5 ప్రజాపాలన ప్రతినిధి: డోకుపర్తి సుబ్బారావు.. ఈ పేరు తెలియని తెలంగాణ ఉద్యమకారుడు వుండరు... తెలంగాణ ఉద్యమంలో తూటాలకు ఎదురు నిలిచి, లాఠీ దెబ్బలు తిని, కేసులను ఎదుర్కొన్న ఉద్యమకారుల్లో డోకుపర్తి సుబ్బారావు చెప్పుకోదగిన వ్యక్తి. అలాంటి ఉద్యమ నాయకుడికి అనుకోని కష్టం వచ్చింది. కాన్సర్ మహమ్మారితో పోరాటం చేస్తున్నారు. గత కొంతకాలంగా ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్న సుబ్బన్నను సహచర ఉద్యమ కారులతో కలిసి సోమన్న పరామర్శించారు. కష్టాల్లో మేమున్నామన్న భరోసా కల్పించారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులు నేడు జీవన పోరాటం చేయాల్సిన దుస్థితి పై మరో పోరాటం చేస్తున్న బత్తుల సోమన్న, ఆత్మీయుణ్ణి కలిసి అధైర్యపడొద్దని ధైర్యమిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుల బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని సోమన్న తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాల్సిన నైతిక బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.. డోకుపర్తి సుబ్బారావుని కలిసి పరామర్శించిన వారిలో బత్తుల సోమయ్యతో బాటు, సహచర ఉద్యమకారులు మాదాస్ శ్రీనివాస్, ఎస్కే అఫ్జల్, అశోక్ సింగ్, అంగడి భిక్షం, వడ్డేబోయిన భిక్షం తదితరులు ఉన్నారు.

## డివిజన్లో ఆర్టీసీ బస్సును ప్రారంభించిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరిష్



మేడిపల్లి, మే5 (ప్రజాపాలన ప్రతినిధి):హబ్సిగూడ డివిజన్లో గత రెండున్నర సంవత్సరాలుగా వెంకట్ రెడ్డి నగర్ నుండి కోఠి 115%ఎ% నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు సర్వీసులను స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరిష్ చొరవతో ఆర్టీసి వారి సహకారంతో మళ్లీ ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరిష్.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 8:30 గంటలకు 115 %ఎ% కోఠి ఆర్టీసీ బస్సు సర్వీసులు అందుబాటులో ఉంటుందని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాగి వెంకట్ రెడ్డి, పూజారి సోమయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, దారం వెంకటేష్ గుప్త, ముశిగంపల శివ గౌడ్, మహిళా మోర్చ అధ్యక్షురాలు రాగి లతా వెంకట్ రెడ్డి,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వడ దెబ్బకు యువకుడు మృతి



కోరుట్ల, మే 05 (ప్రజాపాలన ప్రతినిధి ):వడదెబ్బ తగిలి యువకుడు మృతి చెందిన సంఘటన పట్టణంలోని అంబేద్కర్ నగర్లో గురువారం జరిగింది. వివరాల్లోకి వెళితే... అంబేద్కర్ నగర్ కు చెందిన ఒరిగంటి అజయ్ కుమారు (21) బుధవారం ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో వడదెబ్బ తగిలి అపస్మారక స్థితికి వెళ్లగానే అతని కుటుంబ సభ్యులు గమనించి వెంటనే హాస్పిటల్ కు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు మృతుని కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని పలువురు కోరారు.

## రెచ్చగొట్టడం కాదు -ఆదుకుని అండగా నిలిచే ప్రభుత్వం మాది ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలు మానుకోవాలి



కోరుట్ల, మే 05 (ప్రజాపాలన ప్రతినిధి):రైతులను రెచ్చ గొట్టడం కాదని, ఆపదలో ఉన్న రైతులకు అండగా నిలవడమే మన తెలంగాణ ప్రభుత్వం బాధ్యత అని రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు అన్నారు.బుధవారం రోజున ఎమ్మెల్యే విద్యాసాగర్రావు పై జువ్వాడి కృష్ణారావు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. రైతులను రెచ్చగొడుతూ ఎమ్మెల్యేపై అబద్ధపు మాటలు మాట్లాడుతున్న కృష్ణారావు కు ధీటైన సమాధానం ఇచ్చారు. వరి ధాన్యం కేంద్రాలు ప్రారంభించామని ప్రకృతి వైపరీత్యాలు ఎవరు ఊహించలేరానిదని, ప్రభుత్వం ఇదివరకే కొన్ని సెంటర్ లలో వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని అని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు తను ఒక రైతు రైతుల కష్టం తెలిసిన వ్యక్తి, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై కృష్ణారావు చేసిన వాక్యాలు అర్థరహితమని వెంకట్రావు అన్నారు. ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు రైతు కుటుంబంలో పుట్టి పెరిగి పలుగు, పార పట్టి వ్యవసాయం చేసిన వ్యక్తి అని,కానీ కృష్ణారావు మీరు మీ తండ్రిగారి యొక్క రాజకీయ బలంతో ఎదిగారని మీకు వ్యవసాయం అంటే ఏంటో తెలియదు అని ఏసీలో ఉంటూ కార్లలో తిరుగుతూ రైతులను రెచ్చగొడుతున్నారని అన్నారు. అకాల వర్షాల వల్ల రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షానికి తడిసిపోవడం చాలాబాధాకరమని అన్నారు.ముఖ్యమంత్రి దైర్యంగా సాహసోపేత నిర్ణయం తీసుకునీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని,రైతులు అధైర్య పడవద్దని భరోసా నిచ్చారు. తడిసిన ధాన్యం అరబెట్టెందుకు చర్యలు చేపట్టాలని,రైతులు అకాల వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ వర్షానికి టార్పాలిన్ కవర్లు కప్పుకొవాలని, ఎండకి ధాన్యాన్ని ఆరబెట్టాలనీ సూచించారు. రైతుల పక్షాన నిలిచి వారికి అండగా ఉంటామని రైతులు దైర్యంగా ఉండాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం రైతు బందు పథకం కింద పెట్టుబడి సాయం అందించడంతో పాటుగా ,24 గంటల నిరంతర కరెంటు,రైతు భీమా వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్న విషయాన్నీ రైతులు, ప్రజలు గమనించాలని కోరారు. కాంగ్రెస్ హయాంలో రైతులకు ఎం చేశారో చెప్పాలని చీటి వెంకట్రావు డిమాండ్ చేశారు. కపట ప్రేమలతో రైతులను రెచ్చ గొట్టడం మానుకొవాలని హితావు పలికారు.ప్రకృతి వైపరీత్యాలకు ఎవరు అతీతులు కారని ఈ సందర్భంగా అన్నారు.

## కన్నుల పండువగా శివాని కళాశాల వార్షికోత్సవ వేడుకలు



కరీంనగర్,మే 5 ప్రజాపాలన :శివాని డిగ్రీ మరియు పి.జీ కళాశాల లో సయోనర -22 పేరుతో వార్షికోత్సవం పద్మశాలి ఏసీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మామిళ్ల చంద్రశేఖర్ గౌడ్, ఉప రవాణా అధికారి, కరీంనగర్ రీజియన్. అతిథులుగా డాక్టర్ వాన్నలా రమేష్ ఓఎస్డీ,వీసీ శాతవాహన యూనివర్సిటీ, డాక్టర్ ఎన్వీ. శ్రీరంగ ప్రసాద్ పరీక్షల నియంత్రణ అధికారి, శాతవాహన యూనివర్సిటీ పాల్గొన్నారు. ఈ సందర్భంగావీరు మాట్లాడుతూ ప్రతి విద్యా సంవత్సరం కళాశాలలో వార్షికోత్సవ సభ ను నిర్వహించడం పరిపాటే కానీ కరోనా కారణంగా గత రెండు సంవత్సరాలుగా ఏ కళాశాల వార్షికోత్సవ సభ నిర్వహించలేదని,ఇప్పుడు కరోనా తగ్గు ముఖం పట్టిన తర్వాత తాము హాజరైన మొదటి వార్షోకోత్సవ సభ కావడం అందులో శివాని కళాశాలకు రావడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థిని విద్యార్థులు బాగా చదివి తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కొత్త ప్రభుత్వ ఉద్యోగాలలో విజయం సాధించి ఉద్యోగం పొందాలని, చదువుతో పాటు క్రీడలలో కూజా ప్రావీణ్యం పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ స్థాయిలో క్రీడలలో మరియు వివిధ స్థాయిలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు మరియు డిగ్రీ ఫలితాలలో అత్యధిక గ్రేడ్ లు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ,శాతవాహన యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు వంగపల్లి ఉమాదేవి సతీష్ కుమార్ గారు,కళాశాల డైరెక్టర్లు ఎర్రంశెట్టి మునిందర్ గారు, సిరిపురం ప్రసాద్ గారు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలతో పాటు,జానపద,ప్రాశ్చాత్య నృత్యాలు చేస్తూ ఉత్తేజ పరిచారు.

# పకడ్బందీగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 05 మే ప్రజాపాలన : పకడ్బందీగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లి"మీతో నేను"లి కార్యక్రమంలో భాగంగా లిమోమిన్ పేట్లి మండల పరిధిలోని లిమక్త తండాలి మరియు లికాస్లాబాద్లి గ్రామంలో ఉదయం 7 గంటల నుండి 10.30 గంటల వరకు పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాడుబడ్డ ఇళ్ళు ఎక్కువగా ఉండటంతో వాటిని వెంటనే తొలగించాలని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. పల్లె ప్రగతి పాటించని అధికారులపై తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో పశువుల డాక్టర్ వారానికి ఒకరోజు కచ్చితంగా అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పైపు లైన్ లు ఏర్పాటు చేసి, లీకేజీలు లేకుండా నీటి సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రామంలో 5వ వైర్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పంటపొలాల్లో గ్రామంలో వేలాడుతున్న కరెంటు తీగలను వెంటనే సరిచేయాలని వెల్లడించారు. అవసరమైన చోట స్థంభాలు ఏర్పాటు చేసి, గ్రామంలో విద్యుత్ సమస్యలు లేకుండా చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండని విద్యుత్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి కోనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్



జన్నారం రూరల్, మే 05, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో వరి కోనుగోలు కేంద్రాలను గురువారం పరిశీలించడం జరిగిందని జిల్లా అడిషనల్ కలెక్టర్ మదుసూదన్ నాయక్ అన్నారు, మంగళవారం రాత్రి కురిసిన అకాలా వర్షము ఈదురుగాలులు వలన అన్నదాతలు కష్టపడి పండించిన వరి దాన్యాం తడిచి తీరని నష్టము జరిగిందని అన్నారు, ఈ కార్యాక్రమంలో జిల్లా డిఎం వేణు గోపాల్, మండల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## జువ్వాడి కృష్ణా రావు పరామర్శలు



కోరుట్ల,మే 05 (ప్రజాపాలన ప్రతినిధి ): కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు గురువారం రోజున కోరుట్ల లో పెంట చిన్న ఆశాలు ఇటీవలే అనారోగ్యంతో మరణించగా మరియు గజేంగి రవి వాళ్ళ అమ్మ ఇటీవలే మరణించగా ఏకిన్పుర్ లో బద్ది రాజు మరియు మామిడిపెల్లి గంగారాం కుటుంబాన్ని ,అయిలాపూర్ గ్రామం లో ఇటీవల మరణించిన కరిపెల్లి బూదవ్వ, గడ్డం లక్ష్మి, మారంపల్లి రాములు, నల్ల విశ్వనాథ్ మరియు మునుగూరి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏలేటి శశింధర్ రెడ్డి, కోరుట్ల పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, అయిలాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, తుపాకుల బాజన్న బన్న రాజేష్ మ్యాదరి లక్ష్మణ్ నాయకులు ఏలేటి పుల్లారెడ్డి, మరుపాక సుమన్, శంకర్, ముత్తయ్య, నల్ల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## 8 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ పట్టుకున్న కన్నెపల్లి పోలీసులు



బెల్లంపల్లి మే 5 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్ లోని కన్నెపల్లి పోలీసులూ గురువారం నాడు ఆటోలో క్రమంగా తరలిస్తున్న దాదాపు ఎనిమిది క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు కన్నెపల్లి ఎస్ఐ సురేష్ తెలిపారు. సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ వెంకటపూర్ గ్రామం చుట్టూ పక్కల నుండి పీడీఎస్ రైస్ సేకరించి కాగజనగర్ కి అక్రమంగా కొంతమంది అక్రమార్కులు ఆటో ద్వారా అక్రమంగా పీడీఎస్ రైస్ తరలిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బంది తో కలిసి సూర్జా పూర్ ఆటో స్టాండ్ వద్ద తనిఖీలు నిర్వహించిన అక్రమముగా తరలిస్తున్న సుమారు తొమ్మిది వేల విలువచేసే 8 క్వింటాళ్ళ పీడీఎస్ రైస్ ను, ఆటో తో పాటు మంచిర్యాల ఎన్టీఆర్ నగర్ కు చెందిన నిందితుడు చింతల రమేష్ ను పట్టుకోవడం జరిగిందని. నిందితున్ని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి

### కార్పొరేటర్ సుభాష్ నాయక్



మేడిపల్లి, మే 5 (ప్రజాపాలన ప్రతినిధి):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు స్థానిక కార్పొరేటర్ డాక్టర్ సుభాష్ నాయక్ పేర్కొన్నారు. ఈ మేరకు కార్పొరేటర్ సుభాష్ నాయక్ జలమండలి మేనేజర్ రమ్య ప్రియా మరియు సిబ్బందితో కలిసి డివిజన్లోని పంచవటి కాలనీ రోడ్డు నెంబర్ 3, ఈస్ట్ శ్రీ సాయి నగర్ కాలనీ, మరియు ధరణి కాలనీలో తిరుగుతూ ఎక్కడైతే వాటర్ లైన్ లేదో అక్కడ మిషన్ భగీరథలో భాగంగా నూతన పైప్ లైన్ ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ సుభాష్ నాయక్ సూచించారు.

## కార్ల్ మార్క్స్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

### సీపీఎం జిల్లా,నగర కార్యదర్శులు మిల్కురి వాసుదేవారెడ్డి, గుడికందుల సత్యం



కరీంనగర్, మే 5 ప్రజాపాలన : ప్రపంచ ఆర్థిక నిపుణులు కార్ల్ మార్క్స్ 204వ జయంతి స్థానిక కోతిరంపూర్ లోని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి కార్ల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా ఒక వస్తువుకు అదనపు విలువ ఏర్పడడానికి కారణం కార్మికుల యొక్క శ్రమనే అని గుర్తించిన గొప్ప ఆర్థిక వేత్త అని కొనియాడారు. కార్మికులు శ్రమ చేయడం మూలంగానే కార్పొరేట్ శక్తులు యాజమాన్యాలు లాభాలు గడుస్తున్నారని, కానీ కార్మికుని జీవనం రోజురోజుకు గండంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్ల్ మార్క్స్ గత185 సంవత్సరాల క్రితమే కార్మికుల వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని, న్యాయశాస్త్రము, తత్వశాస్త్రము,చరిత్ర అధ్యయనం చేసి కార్మికులు ఎంత శ్రమ చేసిన అట్టడుగు వర్గాలు గానే మిగిలిపోతున్నారు అని, సమసమాజం ఏర్పడాలంటే కార్ల్ మార్క్స్ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మార్క్స్ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి,గీట్ల ముకుందరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు యూ.శ్రీనివాస్, నగర కమిటీ సభ్యులు పుల్లెల మల్లయ్య,కొంపల్లి సాగర్,కాంపెల్లి అరవింద్,%జీ%. శారద,నాయకులు,రజిత, లక్ష్మి,కె.రమేష్,వేణు,సతీష్,పిల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి మహా సభను విజయవంతం చేయండి



కరింనగర్ జిల్లా ప్రతినిధి, వేం05, ప్రజాపాలన:చట్ట బద్ధతతో రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న "రెడ్ల మహా సంగ్రామం" బహిరంగ సభ ను విజయవం తం చేయాలని రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంది తిరుపతి రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. 2018 అసెంబ్లీఎన్నికల్లో రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు పాక్షిక మేనిఫెస్టోలో పెట్టినట్లుగా రూ. 2 వేల కోట్ల నిధులతో చట్టబద్ధతతో కూడిన రెడ్డి కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలోఆర్థిక మంత్రి హామీ ఇచ్చిన విధంగా ఈ బడ్జెట్ సమావేశాల్లో మొండి చేయి చూపిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రెడ్డి ఐక్య వేదిక ఆధ్వర్యంలో 27న రెడ్ల మహా సంగ్రామం బహిరంగ సభ ను రెడ్డి జాక్ తో కలిసి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## నీటి ఫ్రీజర్ ను ప్రారంభించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్, ప్రవీణ్



బెల్లంపల్లి మే 5 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి శాఖా గ్రంథాలయంలో గురువారం చల్లటి త్రాగునీరు కోసం నీటి ఫ్రీజర్ను ప్రారంభించిన మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకులు, ఉచిత శిక్షణ కోసం వస్తున్న సందర్భంగా వేసవి కాలం అయినందున, చల్లటి మంచినీటి అందించేందుకు గాను బెల్లంపల్లి గ్రంథాలయంలో చల్లటి నీటి ఫ్రీజర్ ను ఏర్పాటు చేస్తున్నామని, నిరుద్యోగ విద్యార్థులు, పాఠకులు అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆయన అన్నారు.

## వైయస్ షర్మిల చేపట్టిన ప్రజా ప్రస్థానం పాదయాత్ర విజయవంతం కావాలని రాచకొండ దర్గాలో శివాలయంలో ప్రత్యేక పూజలు



ఇబ్రహీంపట్నం మార్చి 5 ప్రజాపాలన ప్రతినిధి. :మంచాల మండలం రంగారెడ్డి జిల్లా సరిహద్దు రాచకొండలో వైయస్ షర్మిల చేపట్టిన ప్రజా ప్రస్థానం పాదయాత్ర ఖమ్మం జిల్లాలో 1000 కిలోమీటర్ల మైలు రాయి దాటినా సందర్భంగా వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో రాచకొండ దర్గాలో శివలింగం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ప్రజా సమస్యలలు తెలుసు కోవటానికి 4000 వేళా కిలోమీటర్లు పాదయాత్ర చేయాలని ప్రతి గ్రామానికి వెళుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటు ఎండ ను సైతం లెక్క చేయకుండా పాదయాత్ర చేస్తూ ఎప్పటికప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఒక డైనమిక్ నాయకురాలు వైయస్ షర్మిల గారు అలాంటి నాయకురాలి నాయకత్వంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ లో పని చేయటం చాలా సంతోషంగా ఉంది అన్నారు ప్రజా ప్రస్థానం పాదయాత్ర 4000వేళా కిలోమీటర్లు పూర్తి చేసి ఒక చరిత్ర సృష్టించాలి పాదయాత్ర విజయవంతం కావాలి రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్టానికి తొలి మహిళ ముఖ్యమంత్రి వైయస్ షర్మిల గారు కావాలని ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలోమునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ యండి. రహీం షరీఫ్ 1.ఇబ్రహీంపట్నం మండలం కార్మిక సంఘం నాయకుడు చీమల మహేశ్వరావు2.ఇబ్రహీంపట్నం యువజన విభాగం నాయకుడుగోరెంకాల నంద కుమార్ ముదిరాజ్3.ఆంబోతు. రాము నాయక్నారాయణ పురం మండలం ఎస్టీ సెల్ నాయకుడు4.బొట్ట నాగరాజుచండూరు మండలం అధ్యక్షుడు 5.బనవత్ సుధాకర్ నాయక్ మర్రి గూడ మండలం యువజన విభాగం నాయకుడు 6.నక్క ప్రవీణ్ 7.నేనవత్. శివ నాయక్ 8.యండి మసు తు 9.యండి అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లో నాలా పనులను పరిశీలించిన కార్పొరేటర్ సుమన్ నాయక్



మేడిపల్లి, మే 5 (ప్రజాపాలన ప్రతినిధి) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ పరిధిలో జరుగుతున్న నాలా పనులను డిఈ కురుమయ్యతో కలసి స్థానిక కార్పొరేటర్ సుమన్ నాయక్ పరిశీలించారు. బుధవారం కురిసిన వర్షానికి పొంగుతున్న డ్రైనేజ్ లైన్లను కార్పొరేటర్ సుమన్ నాయక్ క్లియర్ చేయించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ వెలుగొండయ్యా , వైస్ ప్రెసిడెంట్ నరేందర్రెడ్డి, వార్డు ఆఫీసర్ షాన్బాబు, వర్క్ ఇన్స్పెక్టర్లు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

### బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| దుంపాల రాజేష్ | మేడ్చల్ | 9848236015 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | కొడంగల్ | 9666027635 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |


## బెల్లంపల్లిలో అంజన్ కుమార్ యాదవ్ జన్మదినోత్సవ వేడుకలు



బెల్లంపల్లి మే 5 ప్రజా పాలనప్రతినిధి: మాజీ పార్లమెంట్ సభ్యులు టి పి సి సి, ఓ బి సి, వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ జన్మదినాన్ని బెల్లంపల్లి పట్టణంలో యాదవులంతా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, టి పి సి సి ఓ బి సి వైస్ చైర్మన్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, బండి ప్రభాకర్ యాదవ్, మాట్లాడుతూ యాదవ హక్కుల కోసం పోరాడే వ్యక్తి, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన, నాయకుడని అన్నారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ యాదవ్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజెపి నాయకులురాజు లాల్ యాదవ్,గాదం చంద్రమౌళి యాదవ్,నాగన వేణి ఐలయ్య యాదవ్,గాదం శ్రీను, బండి లక్ష్మణ్ , ముష్కి శ్రీను ,మాచర్ల గోపి ,అమ్ముల కుమార్, ఎలకుర్తి వెంకటేష్, మల్లికార్జున్, లెంకల సది, తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ వైరు తగిలి ఆవు మృతి



జన్నారం రూరల్, మే 05, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కామన్ పల్లి గ్రామంలో కరెంట్ వైరు తగలడం వలన మెతకు తన ఎద్దు వేళ్లి మృతి చెందినదిహని యాదగిరి సుదరర్ రావు బుధవారం అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్నెదటి పంట భూమి సాగు సమయంలో అన్నధాత ఎద్దు చనిపోవడం తీరాని అన్యాయం జరిగిందని అయన అన్నారు, మండల వ్యవసాయాధికారి, పశువైద్యాధికారి, మండల తాహసిల్దార్ ఆదేశంతో స్థానిక ఎస్ఐ విచారణ చేపట్టిన తర్వాత ప్రభుత్వం ద్వారా .విద్యుత్ అధికారులు వెంటనే స్పందిందించి నష్టపరిహారం చెల్లించాలని అయన కోరుతున్నారు.

## టీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల పై ఆరోపణలు చేయడం మాని ప్రజా సమస్యలు పరిష్కరించాలి




మేడిపల్లి, మే 5 (ప్రజాపాలన ప్రతినిధి):టీఆర్ఎస్ ప్రభుత్వ, ప్రజా ప్రతినిధులపై ఆరోపణలు చేయడం రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావులు మానుకొని ప్రజా సమస్యలపై దృష్టి సారించి, డివిజన్ అభివృద్ధికి పాటుపడాలని మాజీ కార్పొరేటర్ గంధం జోష్న నాగేశ్వరావులు సూచించారు. రామంతపూర్లో గంధం జోష్న నాగేశ్వరరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ గా శ్రీవాణి వెంకట్ రావు దాదాపు ఒకటిన్నర సంవత్సరం అవుతున్న ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. బుధవారం కురిసిన భారీ వర్షానికి రామంతాపూర్ డివిజన్లోని రామ్ శంకర్ నగర్, శ్రీనగర్ కాలనీ ,వివేక్ నగర్ కాలనీలు ముంపుకు గురైన విషయం తెలుసుకున్న కార్పోరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు అధికారులతో కలిసి సందర్శించిన సమయంలో ఇప్పటికీ 15 సార్లు ఈ కాలనీలలో సందర్శించడం జరిగిందని, అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరిస్తున్నారనీ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నేను లోకల్ అంటూ, సమస్యలపై పూర్తి అవగాహన ఉందని నమ్మబలికి ఎన్నికల్లో గెలిచి ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కార్పొరేటర్ నిర్లక్ష్యం వహిస్తున్నారనీ వారు ఎద్దేవా చేశారు. తమ హయాంలో డివిజన్ను ఎంతో అభివృద్ధి పరచమని, తమ హయాంలో సాంక్షన్ అయినా పనులకే ఇప్పుడు కొబ్బరికాయలు కొడుతున్నారా తప్ప పనులను పూర్తి చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని గంధం జోష్న నాగేశ్వర్ ఆరోపించారు.

## రైతు కోసం కాంగ్రెస్ రణం



ఇబ్రహీంపట్నం మార్చి తేది 5 ప్రజాపాలన ప్రతినిధి: మే 6న వరంగల్ ఆర్ట్స్ కళాశాల లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎఐసిసి రాహుల్ గాంధీ రైతు సంఘర్షణ సభకు ముఖ్య అతిథిగా జరగనున్న. టి పి సి సి రేవంత్ రెడ్డి నాయకత్వం తో వరంగల్ లో రైతు సంఘర్షణ సభకు తరలి రావాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మంచాల మండలం ఎన్ ఎస్ యు ఐ నాయకులు చేతల సతీష్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ వరంగల్ లో జరుగుతున్న రైతు సంఘర్షణ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సతీష్ కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇండ్లు పేదలకు అందించే విధంగా కృషి చేశారని బడుగు బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావలసిందిగా సభను విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నాను.

## ఘనంగా రాయల పుట్టినరోజు వేడుకలు..



పాలేరు మే 5 ప్రజాపాలన ప్రతినిధి :నేలకొండపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి సెంటర్ నందు పాలేరు ప్రజల ఆశజ్యోతి,బడుగు బలహీన వర్గాల గొంతుక రాయల నాగేశ్వరరావు, పుట్టినరోజు వేడుకలు ఘనముగా నిర్వహించడం జరిగింది కేక్ కట్ చేసి వృద్దులకు పండ్లు పాలు. పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో కోరట్లగూడెం యంపిటిసి రేగురి వాసవి పాలేరు నియోజక వర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,దోసపాటి శేఖర్,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని జెర్రిపోతుల సత్యనారాయణ, బోయిన వేణు,తాటికోండ కన్నయ్య,నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు యాతాకుల శ్రీనాథ్, తదితరులు పాల్గొనడం జరిగినది.

## టీఆరెఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు పలువురు ఆశీర్వదించిపరామర్శ



మధిర మే 5 ప్రజా పాలన ప్రతినిధి మన మండలం మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు కె.వి.ఆర్ హాస్పిటల్ అధినేత టిఆర్ఎస్ నాయకులు పలు కార్యక్రమాల్లో భాగంగా మండలం పరిధిలో ఇల్లూరు గ్రామంలో గద్దల నాగేశ్వరావు కుమార్తె అపర్ణ, సంపత్ ల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోమధిర %ంఎ% కాలనీ నందు దారమల్ల నరేష్ కుమార్ అనారోగ్యంతో మరణించగా మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొని పాల్గొన్నారు

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎన్.రాములు

## ధర్మపురి పయనం

మేదరివాడలో ఇద్దరు అన్నదమ్ములు స్నేహితులయ్యారు. నా పేపర్ ఏజెన్సీ టేలా వారి ఇంటిపక్కనే ఉండటంవల్ల నిత్యం కలుస్తుండేవాళ్ళం. రాజనర్సయ్య, శంకర్ వారి పేర్లు అనుకుంటాను. వారి బంధువులు ఇద్దరు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో హాస్టల్ వార్డెన్‌గా, టీచర్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు. కొంతమంది వి.ఎల్.డబ్ల్యు.ఓలు, ప్రాజెక్టు ఇంజనీర్లు, సూపర్‌వైజర్లు, సిబ్బంది ధర్మపురిలో బాగా సన్నిహితులయ్యారు. స్టేట్‌బ్యాంక్ క్యాషియర్‌గా పనిచేసిన మిత్రులు సిగరెట్లు బాగా తాగేవారు. నేను ఆరోగ్యం చెడిపోతుందని వాదించేవాడిని. మరి ఆ కార్మికులు ఎట్లా బతకాలి అని ఆయన ఎదురు ప్రశ్నించేవాడు. నా ఆయుష్షు పదేళ్ళు తగ్గినా ఫర్వాలేదు సిగరెట్లు, బీడీలు తయారు చేసే కార్మికులు నేను వాటిని తాగడంవల్ల బతకగలుగుతున్నారు కదా! అని అనేవాడు. ఈ వాదన నాకు కొత్తగా అనిపించింది. నేను, మా అమ్మ బీడీ కార్మికులైనప్పటికీ ఆయన వాదన ఎందుకో విచిత్రమనిపించింది. ఆలోచించిన కొద్ది ఆ వాదనలోని, మానవతా విలువలు తెలిసివచ్చాయి. చాలా గొప్ప వ్యక్తి అనిపించింది. ఆయన ట్రేడ్ యూనియన్ కార్యకలాపాల్లో చురుకైన నాయకులు అని తర్వాత అర్థమైంది. కార్మిక పక్షపాతిగా అలా ఆలోచించాడని అర్థం చేసుకున్నాను.

అదే బ్యాంకులో కొత్తగా విజయవాడ గుణదల నుండి ఉద్యోగంలో చేరిన జయచంద్రబాబుతో చక్కని స్నేహం కొనసాగింది. ఆయనకు అప్పటికి పెళ్ళి కాలేదు. బ్యాంకుకు ఇల్లు కిరాయికి ఇచ్చిన గంగారాం పట్వారి ఇంట్లో ఉంటుండేవాడు. ప్రభాకర్, జయచంద్రబాబు, సింహరాజు చంద్రమౌళి రెగ్యులర్‌గా కలుస్తుండేవాళ్ళం. ప్రభాకర్ డిగ్రీ అయ్యాక ధర్మపురి చుట్టుపక్కల పోచంపాడు ప్రాజెక్టు కెనాల్స్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తుండేవాడు. జావా సైకిల్ మోటర్‌మీద గిర్ర గిర్ర తిరుగుతుండేవాడు. మాకు నేర్పవయ్యా అంటే, ఉహూఁ అంటూ నిరాకరిస్తుండేవాడు. ప్రభాకర్ వాళ్ళ ఇల్లు ఎంతోమందికి అన్నం పెట్టిన ఇల్లు. వాళ్ళ అమ్మ రాజేశ్వరి వదినె వంటకు రికాం లేకుండా, అలసిపోకుండా అన్నపూర్ణలా వంటలు చేస్తూనే ఉండేది. వడ్డిస్తూనే ఉండేది. ఎప్పుడూ నిండుగా రోజూ ఏదో ఫంక్షన్ జరుగుతున్నట్టుగా ఇల్లంతా జనంతో నిండి ఉండేది. గంగారాం పట్వారికి పట్వారికన్నా మించి అనేక విధాలుగా సాంఘిక గౌరవం, హోదా ఉండేది. 1975 జూన్ 25వ తేదీన ఇందిరాగాంధి ఎమెర్జెన్సీ ప్రకటించినప్పుడు దేశవ్యాప్తంగా అరెస్టులు జరిగాయి. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా పనిచేసిన నన్ను అరెస్టు చేయడానికి పోలీసులు ఆలోచిస్తున్నప్పుడు గంగారాం పట్వారి తన పరపతిని ఉపయోగించి నా తమ్ముడు మా చిన్నమ్మ కొడుకు అని చెప్పి, పేపర్ ఏజెంటుగా పనిచేస్తున్న వ్యక్తిని ఎలా అరెస్టు చేస్తారని సముదాయించారు. అలా ఎమర్జెన్సీలో ధర్మపురిలో అరెస్టు కాకుండా కాపాడినవాడు భీమనాతి గంగారాం పట్వారి.

సరే అది అలా ఉండనీ... మళ్ళీ ప్రస్తుత విషయంలోకి వద్దాం. ఆనాడు 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమం అందరి జీవితాలను అతలాకుతలం చేసింది. నా జీవితంలో అదనంగా మరికొన్ని మలుపులు తెచ్చింది. నాకు రావలసిన ఉద్యోగం, వస్తుందనుకున్న ఉద్యోగం రాకుండా పోయింది. ఆశలు అడియాశలు అయ్యాయి.

జై తెలంగాణ ఉద్యమం వల్ల తెలంగాణా వ్యాప్తంగా విద్యార్థులు ఒక విద్యాసంవత్సరం కోల్పోయారు. సమ్మెలు, ఉద్యమాలు, పోలీసు కాల్పులు, బంధులు మొదలైన వాటితో తెలంగాణ అంతటా సంక్షోభం విస్తరించింది. కేంద్రస్థాయిలో ఇందిరాగాంధీ తన ప్రధానమంత్రి స్థానాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం అనేక చర్యలు చేపట్టింది. తానున్న కాంగ్రెసు పార్టీని రెండుగా చీల్చింది. సీనియర్లను సిండికేట్‌గా పిలిచారు.

1969లో రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. నీలం సంజీవరెడ్డి కాంగ్రెసు పార్టీ తరఫున రాష్ట్రపతిగా పోటీలో నిలబడడం జరిగింది. వి.వి. గిరి మరోవైపున రాష్ట్రపతి పోటీదారులో నిలబడ్డారు. ఇందిరాగాంధీ కాంగ్రెసు అధికార అభ్యర్థి నీలం సంజీవరెడ్డి కాకుండా ఆత్మప్రబోధం పేరుతో వి.వి. గిరిని రాష్ట్రపతిగా ఎన్నికయ్యేట్టు చూశారు. అలా కాంగ్రెసులో, దేశవ్యాప్తంగా రాష్ట్రాల్లో సంఘర్షణలు మొదలయ్యాయి.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## 27న రెడ్డి మహ సభను విజయవంతం చేయండి

కరీంనగర్,మే 5 ప్రజాపాలన క్రైమ్ :2018 అసెంబ్లీఎన్నికల్లో రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు పాక్షిక మేనిఫెస్టోలో పెట్టినట్లుగా రూ. 2 వేల కోట్ల నిధులతో చట్టబద్ధతతో కూడిన రెడ్డి కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలి, ఈ నెల 27న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న "రెడ్ల మహా సంగ్రామం" బహిరంగ సభ ను విజయవంతం చేయాలని రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంది తిరుపతి రెడ్డి బుధవారం ఒక ప్రకటన లో కోరారు. హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలోఆర్థిక మంత్రి హామీ ఇచ్చిన విధంగా ఈ బడ్జెట్ సమావేశాల్లో మొండి చేయి చూపిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రెడ్డి ఐక్య వేదిక ఆధ్వర్యంలో 27న రెడ్ల మహా సంగ్రామం బహిరంగ సభ ను రెడ్డి జాక్ తో కలిసి ఏర్పాటు చేశామని సంది తిరుపతి రెడ్డి తెలిపారు . ప్రభుత్వం వెంటనే స్పందించి రూ. 2 వెల కోట్లతో చట్టబద్ధత కల్పిస్తూ రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతు కుటుంబానికి 5 లక్షల వరకు ఆరోగ్య భీమా వర్తింపజేయాలన్నారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు నెల నెలా 5 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి. ప్రతి నియోజకవర్గంలో ఒక జనరల్ గురుకులం ఏర్పాటు చేయాలని,ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కోరారు. సమస్యల సాధనకోసం చేపట్టిన ఈ చలో హైదరాబాద్ 27 రెడ్ల మహాసంగ్రామం బహిరంగ సభకు పెద్ద ఎత్తున రెడ్డి భాంధవులు స్వచ్ఛంధ గా తరలి రావాలని సంది తిరుపతి రెడ్డి కోరారు.

## సేవా సదనముమానసిక దివ్యాంగులకు అన్న వితరణ



మధిర మే 5 ప్రజా పాలన ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు సేవా సదనం లో దాతల సహకారంతోమధిర పట్టణ వాస్తవ్యులు కీర్తిశేషులు శ్రీ నల్లపు లువిజమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుమార్తె లినల్లపు స్వర్ణలతలి అల్లుడు లిసుందర్ రావులి మనవడు 'మనవరాలు ర ఈరోజు డాక్టర్ వసంతమ్మ సేవాసదనము మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలోచేసినారుసేవా సదనం డైరెక్టర్ డాక్టర్ కె షీలారాము మాట్లాడుతూ లువిజమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు దేవుని ఆశీర్వాదం ఉండాలని కోరారు అంతేకాకుండా మానసిక దివ్యాంగుల అన్న వితరణ చేసినందుకు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు.

## శ్రీ దివ్య షిరిడి సాయిబాబా మందిరము నందు సాయి ప్రసాదం అన్నదానంవితరణ



మధిర మే 5 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శ్రీ సాయి బాబా సన్నిధి లో గురువారం నాడు దాతల సహకారంతోఅన్నదానంకార్యక్రమగురువారం,పాల్గుణ మాసంశ్రీ దివ్య షిర్డీ సాయిబాబా దేవాలయం మందిరము నందు సాయి ప్రసాదం దాతలుయర్రం వెంకట పున్నారెడ్డి ధర్మపత్ని కళ్యాణి యర్రం విద్యా సాగర రెడ్డి, ధర్మపత్ని శ్రీలత, చిన్నయి అన్న ప్రసాదం వితరణ చేసినారుఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారుఈ సందర్భంగా ఆలయ కమిటీ మాట్లాడుతూ ప్రతి గురువారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం జరుగును ఈ రోజు సాయంత్రం సాయి పల్లకి సేవ జరుగుతుందని ఇది భక్తుల సహకారంతో సాయి భజన జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ దివ్య షిరిడి సాయిబాబా భక్తులు, నిత్య సేవకులు పబ్బతి నాగేశ్వరరావు, సత్యవతి దాతలుచే అన్నదాన వితరణ చేసినారు మరియు కమిటీ సభ్యులు, ఆచార్యులు పాల్గొన్నారు

## తెలంగాణలో తిరుగులేని శక్తిగా బిజెపి



కరింనగర్ జిల్లా ప్రతినిధి, మే05, ప్రజాపాలన: తెలంగాణలో బిజెపి తిరుగులేని రాజకీయ శక్తిగా అవతరించిందని,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ తీసుకుంటున్నా నిర్ణయాలతో కేసీఆర్ సర్కార్ ఉక్కిరి బిక్కిరి అవుతుందని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. బండి సంజయ్ తలపెట్టిన ప్రజా సంగ్రామ యాత్ర 2 లో భాగంగా గురువారం సాయంత్రం మహబూబ్ నగర్ లో జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరయ్యే జనం గోస– బిజెపి భరోసా సభకు కరీంనగర్ నుండి బీజేపీ శ్రేణుల తో కలిసి ఆయన అక్కడికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో టిఆర్ఎస్ కుటుంబ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని, ప్రజలంతా దేశంలో, రాష్ట్రంలో బీజేపీ నాయకత్వాన్ని బలంగా కోరుకుంటున్నారని చెప్పారు. ఈ మధ్య కాలంలోటిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ ప్రకటన, రైతుల పంట కొనుగోలు ప్రకటనలు బిజెపి పోరాట ఫలితమేనన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ ప్రత్యామ్నాయంగా బిజెపి అవతరించిందని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీఆర్ఎస్ పార్టీని ధీటుగా ఎదుర్కోవడానికి బిజెపి సిద్ధంగా ఉందని అన్నారు.

## మంచినీరు కల్పించలేని దుస్థితిలో నగరపాలక సంస్థ



కరింనగర్ జిల్లా ప్రతినిధి, మే05, ప్రజాపాలన: మంచినీరు కల్పించలేని దుస్థితిలో నగరపాలక సంస్థ ఉందని , ప్రజల ఇబ్బందులు చూడలేక తన స్వంత కర్చులతో ట్యాంకర్ ల ద్వారా త్రాగు నీటిని అందించడం జరుగుతుందని బిజెపి కార్పొరేటర్ కోలగాని శ్రీనివాస్ తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. తీగలగుట్టపల్లీ గ్రామపంచాయతీ కరీంనగర్ నగర పాలక సంస్థలో విలీనమై ఒకటవ డివిజన్ గా ఆవిర్భవించి మూడు సంవత్సరాలు కావస్తున్నా , కనీసం ఇక్కడి ప్రాంతానికి నీటి వసతి కల్పించలేని దుస్థితిలో నగరపాలక సంస్థ ఉందని ఆయన అన్నారు. ఒకటో డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో భూగర్భజలాలు అడుగంటి నీటి సమస్య తో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృశ్యా., గత కొన్ని రోజులుగా తన సొంత ఖర్చులతో ట్రాక్టర్ ట్యాంకర్లను ఏర్పాటు చేసి, డివిజన్లోని ఆయా ప్రాంతాల్లో నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించడానికి కార్పొరేటర్ శ్రీనివాస్ కృషి చేస్తున్నారు . డివిజన్ లోని నీటి సమస్య పరిష్కారం కోసం నగర పాలక యంత్రాంగం నేటికీ పనులు ప్రారంభించక పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నగరపాలక సంస్థ పాలకవర్గం, యంత్రాంగం డివిజన్లోని ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను తీర్చడానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## దుర్గా భవానీ ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ వి సత్యనారాయణ



కరీంనగర్,మే 5 ప్రజాపాలన క్రైమ్ :కరీంనగర్ మండలంలోని నగునూరులో గల దుర్గ భవాని ఆలయంలో జరిగిన 5వ వార్షికోత్సవంలో గురువారం నాడు జరిగిన లిశంకరుల విగ్రహా స్థిర ప్రతిష్ట, కుంభాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పోలీస్ కమీషనర్ వి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ శృంగేరీ మహా సంస్థానం అనుబంధ పీఠమైన యడతోరే పరివ్రాజకులు శంకర భారతి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్మితమైన పలు ఆలయాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వేదాంత పండితులు పురాణం ఉమా మమేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ హామీని నెరవేర్చాలి: టిడిపి



మధిర మే 5 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గురువారం నాడు తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన టిడిపి కార్యాలయంలో సమావేశంలో రామనాథం కిసందర్భంగా మాట్లాడుతూ ,2018 ముందస్తు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా టిఆర్ఎస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేశారని, కానీ ఆ హామీని ఇప్పటి వరకు కు నెరవేర్చలేదని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు ధ్వజ మెత్తారు. రైతుల ఓట్ల కోసం హామీ ఇచ్చి రుణమాఫీ చేయకుండా రైతులను టిఆర్ఎస్ ప్రభుత్వం దగా చేసిందని, ఇప్పటికైనా తక్షణమే రైతు రుణమాఫీ హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత వేసవి కాలములో ఎండల తీవ్రత పెరుగుతున్న కారణంగా గ్రామాలలో నీటి ఎద్దడి పెరుగుతున్నదని స్థానిక ప్రభుత్వ అధికారులు నీటి ఎద్దడిని నివారించటానికి తగిన చర్యలు తీసుకోవాలని అలాగే తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని రోజువారీ తాగునీటి సరఫరా సక్రమంగా జరిగే విధంగా అధికారులు దృష్టి సారించాలని టిడిపి నాయకులు కోరారు. ఈ సమావేశములో జిల్లా ఉపాధ్యక్షుడు వంగాల రామకోటి, మధిర పట్టణ మరియు మండల అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, మామిడి పుల్లారావు, మహిళ కార్యదర్శి మేడేపల్లి రాణి, తెలుగు యువత బాధ్యులు యలమంచలి.శివ, మేడ వెంకటేశ్వరరావు, అనుమోలు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన 12 వ డివిజన్ కార్పొరేటర్



మేడ్చల్ జిల్లా(ప్రజాపాలన): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు చామకూర మల్లారెడ్డి సహకారంతో 12వ డివిజన్ కార్పొరేటర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో TUFIDC FUNDతో 444 మీటర్ల డ్రైనేజ్ పనులను మేయర్ మేకల కావ్య , డిప్యూటీ మేయర్ రెడ్డిశెటి శ్రీనివాస్ , స్థానిక కార్పొరేటర్ శాంతి కోటేష్ గౌడ్ , ముఖ్య అతిథులుగా విచ్చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ దున్నపోతుల యాదగిరి, యూత్ ప్రెసిడెంట్ బాను కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి కృష్ణ, కాలనీవాసులు డేవిడ్, రామ్మోహన్, రాజు, రాధాకృష్ణ, సుశీల, బి.బి,కతిజ, అనిత, శిల్ప,అనుపమ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజా సమస్యలపై రామంతాపూర్లో పర్యటించిన ఎమ్మెల్యే కార్పొరేటర్



మేడిపల్లి, మే 5 (ప్రజాపాలన ప్రతినిధి):రామంతాపూర్ డివిజన్లో పలు కాలనీలలో ప్రజా సమస్యలపై అధికారులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు పర్యటించారు. డివిజన్లోని రామ్ శంకర్ నగర్, ఈస్ట్ శ్రీనివాసపురంలో జలమండలి అధికారులు, జిహెచ్ఎంసి అధికారులు, ఎలక్ట్రికల్స్ అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి పర్యటించి కాలనీలలో నెలకొన్న సమస్యలు గురించి ఎమ్మెల్యే, కార్పొరేటర్ తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి పలు సమస్యలు స్ట్రామ్ వాటర్, సీవ రేజ్ లైన్స్, త్రాగే నీటి సమస్య, సీసీ కెమెరాలు లేకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు పైన ఎమ్మెల్యే, కార్పొరేటర్ స్పందించి సంబంధిత అధికారులను ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిసి అరుణకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, డిఈ నాగమణి, డి ఈ చందన, ఏఈ జ్యోతి, జలమండలి అధికారులు జి ఎం జాన్ షరీఫ్, డి జి యం రజనీకాంత్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ రాములు, ఏఈ శ్రీనివాస్, వారితో పాటు రామ్ శంకర్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, ఈస్ట్ శ్రీనివాసపురం కాలనీ అసోసియేషన్ సభ్యులు, మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# అందాల రాక్షసి 'హ్యాపీ బర్త్ డే' రిలీజ్ డేట్ ఫిక్స్..!

అందం అభినయంతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న డెహ్రాడూన్ బ్యూటీ లావణ్య త్రిపాఠి.. ఇప్పుడు "హ్యాపీ బర్త్ డే" అనే యాక్షన్ క్రైమ్ కామెడీతో అలరించడానికి రెడీ అయింది. విలక్షణమైన రచన – టేకింగ్ తో విమర్శకుల ప్రశంసలు అందుకున్న 'మత్తు వదలరా' ఫేమ్ రితేష్ రానా ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు.'హ్యాపీ బర్త్ డే' చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తో కలిసి క్లాప్ ఎంటర్టైన్మెంట్ ప్రతాకంపై నిర్మిస్తున్నారు. కాస్టింగ్ మరియు టైటిల్ సాఫ్ట్ గా అనిపించవచ్చు కానీ.. ఇది సాధారణ చిత్రం కాదని చిత్ర బృందం చెబుతోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా విడుదల తేదీని తాజాగా ప్రకటించారు."హ్యాపీ బర్త్ డే" సినిమాని జూలై 15న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. లావణ్య త్రిపాఠి ఫస్ట్ లుక్ పోస్టర్ మరియు సత్య పుట్టినరోజు పోస్టర్ వదిలిన అసాధారణమైన పోస్టర్ ఆకట్టుకున్నాయి. ఇప్పుడు లేటెస్టుగా వచ్చిన రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ పోస్టర్ కూడా ఆసక్తికరంగా ఉంది.ఇందులో ట్రెండీ కాస్ట్యూమ్స్ లో ఉన్న లావణ్య.. రెండు చేతుల్లో రెండు తుపాకులను పట్టుకొని ఆనందంతో గెంతుతూ కనిపిస్తోంది. ఈ పోస్టర్ లో కొందరు గన్స్ %శశశ% ఫోర్స్ వైపు గన్స్ గురి పెట్టడం.. 'నో గన్ నో ఎంట్రీ' అనే ప్రకటన ఈ సినిమా విచిత్ర స్వభావాన్ని తెలియజేస్తోంది."హ్యాపీ బర్త్ డే" అనేది ఒక పాన్ తెలుగు ఫిలిం అనే మేకర్స్ పేర్కొన్నారు. ఇది రితేష్ రానా మార్క్ సర్రియల్ కామెడీ థ్రిల్స్ మరియు యాక్షన్ తో కల్పిత ప్రపంచంలోకి తీసుకెళ్లనున్నారని చెబుతున్నారు. ఇందులో సత్య' వెన్నెల కిషోర్'గుండు సుదర్శన్ లతో పాటు 'మత్తు వదలారా' ఫేమ్ నరేష్ అగస్త్య కీలక పాత్ర పోషిస్తున్నారు.మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని – రవిశంకర్ యలమంచిలి సమర్పణలో చిరంజీవి (చెర్రీ) మరియు హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మించారు. కాలభైరవ సంగీతం సనకూర్చగా.. సురేష్ సారంగం సినిమాటోగ్రఫీ అందించారు. డైరెక్టర్ రితేష్ రానా స్వయంగా డైలాగ్స్ రాయగా.. నార్ని శ్రీనివాస్ ఆర్ట్ డైరెక్టర్ గా.. శంకర్ ఉయ్యాల స్టంట్ మాస్టర్ గా వర్క్ చేశారు.




# 'డాక్టర్ స్ట్రేంజ్' కు తెలుగులో ఏమాత్రం బజ్ లేదే..!



కరోనా పాండమిక్ నేపథ్యంలో భారతీయ సినీ అభిమానుల అభిరుచిలో చాలా మార్పులు గమనించవచ్చు. ఓటీటీ ఫ్లాట్ ఫార్మ్స్ లో విరివిగా కంటెంట్ అందుబాటులో ఉండటంతో.. కొన్ని ఎంపిక చేయబడిన చిత్రాలను మాత్రమే వారు బిగ్ స్క్రీన్ మీద చూడటానికి ఆసక్తి కనబరుస్తున్నారు. గత ఆరు నెలలుగా విడుదలైన సినిమాలను.. వాటిల్లో ఆదరణ దక్కించుకున్న చిత్రాలను గమనిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. ఇటీవల కాలంలో 'పుష్ప: ది రైజ్' – 'ఆర్.ఆర్.ఆర్' – 'కేజీఎఫ్: చాప్టర్ 2' వంటి లార్జర్ థెన్ లైఫ్ సినిమాలు విశేషమైన ప్రేక్షకాదరణ అందుకున్నాయి.దేశవ్యాప్తంగా అన్ని భాషల్లోనూ సత్తా చాటి బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు నమోదు చేశాయి. అలానే 'అఖండ' 'శ్యామ్ సింగరాయ్' 'బంగార్రాజు' 'డీజే టిల్లు' 'భీమ్లా నాయక్' వంటి తెలుగు చిత్రాలు కూడా ఆడియన్స్ ను అలరించాయి. అదే సమయంలో వచ్చిన పలు హాలీవుడ్ డబ్బింగ్ సినిమాలు తిరస్కరణకు గురయ్యాయి.'స్పైడర్ మ్యాన్: నో వే హోమ్' వంటి హాలీవుడ్ సినిమా థియేటర్లలో ఉన్నప్పుడు వచ్చిన 'పుష్ప' సినిమా కలెక్షన్స్ పై ప్రభావం పడుతుందని పలువురు అభిప్రాయ పడ్డాయి. అయితే అలాంటిదేమీ జరగలేదు. అనేక రాష్ట్రాల్లో రాత్రిపూట కర్ఫ్యూలు – ఆక్యుపెన్సీ పరిమితులు ఉన్నప్పటికీ 'పుష్ప' సినిమాకు ఆదరణ దక్కింది.తెలుగులో 'స్పైడర్ మ్యాన్' కొత్త సిరీస్ కు ఆశించిన స్థాయిలో ఆదరణ రాలేదనే చెప్పాలి. ఆ తర్వాత వచ్చిన కొన్ని హాలీవుడ్ మూవీస్ ని కూడా పట్టించుకోలేదు. నిజానికి ఒకప్పుడు హాలీవుడ్ చిత్రాలకు.. ముఖ్యంగా సూపర్ హీరో మూవీస్ కు ఇండియాలోనూ మంచి క్రేజ్ ఉండేది. మార్వెల్ స్టూడియోస్ వారి 'అవెంజర్స్: ఎండ్ గేమ్' మరియు 'అవెంజర్స్: ఇన్ఫినిటీ వార్' సినిమాలు మన దగ్గర కూడా మంచి వసూళ్ళు రాబట్టాయి.కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. తెలుగు ప్రేక్షకులు ఆంగ్ల చిత్రాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. సూపర్ హీరోల సినిమాలంటే బోర్ గా ఫీల్ అవుతున్నారు. ఓటీటీలో వచ్చాక చూద్దాంలే అనే ధోరణిలో ఉంటున్నారు. ఇలాంటి టైంలో హాలీవుడ్ సినీ ప్రియుల్లో బాగా ఫేమస్ అయిన 'డాక్టర్ స్ట్రేంజ్' సిరీస్ లో కొత్త సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది.మార్వెల్ స్టూడియోస్ నిర్మాణంలో 'డాక్టర్ స్ట్రేంజ్ ఇన్ ది మల్టీవర్స్ ఆఫ్ మ్యాడ్ నెస్' అనే టైటిల్ తో రూపొందిన ఈ చిత్రం మే 6న విడుదలకు సిద్ధంగా ఉంది. మరికొన్ని గంటల్లో థియేటర్లలోకి రాబోతున్న ఈ సూపర్ హీరో సినిమాపై ఏమాత్రం బజ్ లేదు. తెలుగు రాష్ట్రాల్లోని అర్బన్ ఆడియన్స్ సైతం ఈ హాలీవుడ్ చిత్రం పట్ల ఆసక్తి చూపించకపోవడం గమనార్హం.కొన్ని మీడియాలలో హాలీవుడ్ సినిమాని చూసి తెలుగు మరియు హిందీ చిత్రాలు భయపడుతున్నాయని హడావిడి చేస్తూ.. 'డాక్టర్ స్ట్రేంజ్' న్యూ సిరీస్ కు బజ్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాయి. కానీ రియాలిటీలో జనాలు ఈ సినిమాని పెద్దగా పట్టించుకోవడం లేదు. అందరూ ఈ సూపర్ హీరో సినిమాని ఓటీటీలో వచ్చినప్పుడు చూడొచ్చులే అనే ఆలోచనలో ఉన్నారు.అదే సమయంలో మే 12న విడుదల కానున్న సూపర్ స్టార్ మహేష్ బాబు 'సర్కారు వారి పాట' సినిమాపై తెలుగు ప్రేక్షకులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ఆ తర్వాత రాబోయే 'ఎఫ్ 3' 'మేజర్' వంటి పలు క్రేజీ చిత్రాల కోసం ఎదురు చూస్తున్నారు. ఆంగ్ల డబ్బింగ్ చిత్రాలపై అంతగా ఆసక్తి కనబరచడం లేదు. మరి రేపు రిలీజ్ అవుతున్న 'డాక్టర్ స్ట్రేంజ్' మూవీ ఈ వీకెండ్ లో ఎలాంటి వసూళ్ళు సాధిస్తుందో చూడాలి.

# వీరమల్లులో బాహుబలి స్టార్.. భారీ పారితోషికం!



పవన్ కళ్యాన్.. క్రిష్ ల కాంబోలో రూపొందుతున్న హరి హర వీరమల్లు సినిమా షూటింగ్ మెల్ల గా ఆగుతూ సాగుతూ నడుస్తోంది. కరోనా వల్ల చాలా గ్యాప్ తర్వాత ప్రారంభం అయిన హరి హర వీరమల్లు సినిమా షూటింగ్ ఇటీవలే ఒక షెడ్యూల్ ను ముగించారు. తదుపరి షెడ్యూల్ కు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇదే సమయంలో హరి హర వీరమల్లు సినిమాలో బాలీవుడ్ హాట్ బ్యూటీ.. బాహుబలి సినిమా లో ఐటెం సాంగ్ చేసి బాహుబలి స్టార్ గా పేరు దక్కించుకున్న నోరా ఫతేహీ కి ఛాన్స్ ఇచ్చారనే వార్తలు వస్తున్నాయి.ఈ సినిమా లో పవన్ కు జోడీగా ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ నటిస్తున్న విషయం తెల్సిందే. ఆమె హీరోయిన్ గా నటిస్తున్నా కూడా మరో ఇద్దరు ముద్దుగుమ్మలు ఈ సినిమాలో కనిపించబోతున్నారట. అందులో ఒక ముద్దుగుమ్మ బాహుబలి స్టార్ నోరా ఫతేహీ. ఈ అమ్మడు ఒక పాటలో కనిపించడంతో పాటు సినిమాలో అత్యంత కీలక సన్నివేశాల్లో కొద్ది సమయం కనిపించబోతుందట.ఆమె సినిమాలో ముఖ్య పాత్ర అవ్వడంతో పాటు ఐటెం సాంగ్ చేయబోతున్న నేపథ్యంలో భారీ పారితోషికం ఆఫర్ చేశారట. కాస్త అటు ఇటుగా ఆమెకు 45 లక్షల రూపాయల పారితోషికంను మేకర్స్ ఆఫర్ చేశారని తెలుస్తోంది. కేవలం రెండు వారాల షెడ్యూల్ లో ఆమె పాల్గొంటుందని.. ఆ తర్వాత సినిమా ప్రమోషన్ కు ఆమె వస్తుందని అంటున్నారు. అయినా కూడా అంత భారీ పారితోషికం ఇవ్వడం ఆశ్చర్యంగా ఉంది.నోరా ఫతేహీకి ముందు బాలీవుడ్ హాట్ బ్యూటీ ని ఆ పాత్రకు ఎంపిక చేయాలనుకున్నారు. కాని ఆ హీరోయిన్ ఇటీవల వివాదంలో ఇరుక్కుంది. దాంతో ఆమెను వద్దనుకుని ఈమెకు ఛాన్స్ ఇవ్వడం జరిగింది. బాలీవుడ్ తో పాటు సౌత్ లో అన్ని భాషల్లో ఈ సినిమాను విడుదల చేసేలా దర్శకుడు క్రిష్ మరియు చిత్ర నిర్మాతలు ఇప్పటి నుండే ప్లాన్ చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది.ఈ సినిమా కథ యూనివర్శల్ అప్పీల్ ఉన్న కథ అని.. అందుకే బాలీవుడ్ ప్రేక్షకులకు ఈ సినిమా తప్పకుండా కనెక్ట్ అవుతుందని అంటున్నారు. పైగా దర్శకుడు క్రిష్ కు బాలీవుడ్ లో మంచి క్రేజ్ ఉంది. అందుకే ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా అవ్వడం వల్ల ఇప్పటికే అక్కడ ఆసక్తికర చర్చ జరుగుతుందనే టాక్ వినిపిస్తుంది. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీ విషయంలో స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది.

# డ్యూటీ కోసం ప్రాణమిచ్చే వాడు వేలల్లో ఒక్కడే




యాంగ్రీ యంగ్ మెన్ డా. రాజశేఖర్ మళ్లీ ట్రాక్ లోకి వచ్చేస్తున్నారు. గతంలో పవర్ ఫుల్ పోలీస్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ఆయన మరోసారి తన సత్తా చూపించేందుకు రెడీ అవుతున్నారు. ప్రవీణ్ సత్తారు తెరకెక్కించిన 'పీఎస్ వీ గరుడ వేగ' ప్రశాంత్ వర్మ 'కల్కి' చిత్రాలతో మళ్లీ ట్రాక్ లోకి వచ్చిన డా. రాజశేఖర్ ఈ సినిమాతో మంచి విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా గుడ్ కమ్ బ్యాక్ ఫిల్మ్ అనిపించుకున్నారు. కోవిడ్ కారణంగా చాలా విపత్కర పరిస్థితుల్ని ఎదుర్కొని ఆల్మోస్ట్ చావు అంచుల దాకా వెళ్లొచ్చిన ఆయన కొంత విరామం తరువాత మళ్లీ తనకు కలిసొచ్చిన పోలీస్ క్యారెక్టర్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు.డా. రాజశేఖర్ నటిస్తున్న తాజా చిత్రం 'శేఖర్'. జీవితా రాజశేఖర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. మలయాళ సూపర్ హిట్ ఫిల్మ్ 'జోసెఫ్' ఆధారంగా ఈ మూవీని ఓ మర్డర్ మిస్టరీ థ్రిల్లర్ గా తెరకెక్కించారు. కెరీర్ పరంగా విభిన్నమైన పాత్రల్లో నటించాలని నిర్ణయించుకున్న రాజశేఖర్ చేస్తున్న మరో డిఫరెంట్ థ్రిల్లర్ ఇది. పెగాసస్ సినీ కార్ప్ తౌరుర్ సినీ కార్ప్ సుధాకర్ ఇంపెక్స్ ఐపీఎల్ త్రిపుర క్రియేషన్స్ బ్యానర్ లపై భీరం సుధాకర్ రెడ్డి శివానీ రాజశేఖర్ శివాత్మిక రాజశేఖర్ వెంకట శ్రీనివాస్ బొగ్గరం ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.మర్డర్ మిస్టరీ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ చిత్రంలో డా. రాజశేఖర్ పెద్ద కుమార్తె శివాని కీలక పాత్రలో నటించింది. తొలి సారి ఇలా ఈ తండ్రీ కూతుళ్లు కీలక పాత్రల్లో తల్లి జీవిత డైరెక్టర్ గా రూపొందిన సినిమాగా ఈ చిత్రం అరుదైన ఘనతని సాధించింది.ఇందులో రాజశేఖర్ శివానీ రియల్ లైఫ్ తరహాలోనే తండ్రీ కూతుళ్లుగా నటించారు. దీంతో ఈ మూవీపై సహజంగానే అంచనాలు ఏర్పడ్డాయి. పోలీస్ పాత్రల్లో రాజశేఖర్ నటించిన ప్రతీ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. ఆ సెంటిమెంట్ ప్రకారం ఈ మూవీ కూడా సూపర్ హిట్ అవుతుందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి.అన్నిటికే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ మే 20న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం గురువారం ఈ మూవీ ట్రైలర్ ని విడుదల చేశారు. సమీర్ వాయిస్ ఓవర్ లో ట్రైలర్ మొదలైంది. 'పోలీస్ యూనిఫామ్ వేసుకుని కూడా డ్యూటీ చేయని వాళ్లు చాలా మంది వుంటారు. అదే పోలీస్ ఉద్యోగానికి రిజైన్ చేసి కూడా డ్యూటీ కోసం ప్రాణమిచ్చే వాళ్లు వేలల్లో ఒక్కరే వుంటారు అంటూ రాజశేఖర్ స్వాగ్ ఎంట్రీతో ట్రైలర్ మొదలైంది.ఇందూకి యాక్సిడెంట్ జరుగుతుంది. ఆ యాక్సిడెంట్ ప్రమాదం కాదని శేఖర్ కనిపెడతాడు. అసలు శేఖర్ ఎవరు? అతని గతమేంటీ? . వరుస హత్యల వెనక వున్నది ఎవరు? .. సుంకర మెట్టకు చెందిన శేఖర్ వరుస హత్యల వెనకున్నది ఎవరో కనిపెట్టాడా? ఫైనల్ గా ఏం జరిగింది? కథ ఎలా సుఖాంతమైంది? అన్నదే ఈ చిత్ర ప్రధాన కథ. రాజశేఖర్ సాల్ట్ అండ్ పెప్పర్ లుక్ లో తనదైన స్వాగ్ తో టెర్రిఫిక్ గా కనిపిస్తున్నాడు. ప్రకాశ్రాజ్ ఆత్మీయ రంన్ అభినవ్ గోమఠం కన్నడ కిషోర్ సమీర్ తనికెళ్ల భరణి కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీ రాజశేఖర్ కు మరో హిట్ ని అందించేలా కనిపిస్తోంది.

## ఇంట్రెస్టింగ్ గా సమంత "యశోద" ఫస్ట్ గ్లింప్స్




ప్రస్తుతం కతువాకుల రెండు కాదల్ విజయాన్ని ఆస్వాదిస్తున్న సమంత తదుపరి ఫీమేల్ సెంట్రిక్ మూవీ యశోదలో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగస్ట్ 12, 2022 న థియేటర్ల లో విడుదల కానుంది. ఈరోజు ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ ను విడుదల చేశారు మేకర్స్. డైలాగ్ లేని ఫస్ట్ గ్లింప్స్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది.ఆసుపత్రి ఎంత పెద్దదో చూపిస్తూ ఫస్ట్ గ్లింప్స్ ముగుస్తుంది. ఫస్ట్ గ్లింప్స్ లో పెద్దగా వివరాలను వెల్లడించనప్పటికీ, సినిమా సైకలాజికల్ థ్రిల్లర్ అని తెలుస్తోంది. వరలక్ష్మి శరత్‌కుమార్, రావు రమేష్, ఉన్ని ముకుందన్, మురళీ శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి హరి, హరీష్‌లు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ బహుభాషా ప్రాజెక్ట్‌ను శ్రీదేవి మూవీస్ బ్యానర్ పై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తుండగా, మణిశర్మ ఈ చిత్రానికి సౌండ్‌ట్రాక్‌లు సమకూరుస్తున్నారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989